
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 2, మే, 2023 16 పేజీలు


## గ్రామదేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..

# అన్నదాత ఆగమాగం



2లో..

నర్సంపేట, ప్రభాతవార్త:

గత వారం రోజుల నుండి నర్సంపేట డివిజన్‌లో కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతూ చేతికి వచ్చిన పంటలను రక్షించుకోవడానికి ఆగమాగమవుతున్నారు. గత నెలలో కురిసిన వడగండ్ల వర్షానికి మిర్చి, మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా దెబ్బతినగా, ప్రస్తుతం ఎంతో కొంత చేతికి వచ్చిన మొక్కజొన్న, మిర్చి పంటలను కల్లాలో ఆరబోయగా అకాల వర్షాలకు తడిచి ముద్దవుతున్నాయి. దీంతో రైతులు పూర్తిగా నష్టానికి గురయ్యారు. మొక్కజొన్న ఎకరాకు రూ.25 నుంచి 30వేలు పెట్టుబడులు పెట్టి, మిర్చి పంటకు రూ.లక్షపైగా పెట్టుబడులు పెట్టి నష్టపోయారు.

**మిర్చి పంటకు రూ.లక్షపైగా పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు**






# అకాల వర్షాలతో రైతులు అతలాకుతలం

## పంట నష్టాన్ని పారదర్శకంగా నివేదిక ఇవ్వాలి

## అధైర్య పడకండి బీజేపీ అండగా ఉంటుందని హామీ

## వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ,ప్రభాతవార్త, మే 01:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు రైతన్నల జీవితాలను చిన్నాభిన్నం చేశాయని రైతంగానికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీఫ్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం 38వ డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్ర మోహన్, కిసాన్ మోర్చ అధ్యక్షులు ఇనుముల రాజు అధ్యక్షతన ఖిలా వరంగల్ కోటలో అకాల వర్షాలతో పంట నష్టం చెందిన గ్రేటర్ వరంగల్ నగర శివార్లలోని రైతుల పొలాల వద్దకు బీజేపీ శ్రేణులతో కలిసి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి భీకర రూపంలో వచ్చిన గాలి వాన తెలంగాణ రైతాంగాన్ని నిలువెల్లా దోచుకు కెళ్లిందని, ఈ సమయంలో అండగా ఉండాల్సిన కేసీఆర్ ప్రభుత్వం పేరుకే మాటలు చెబుతూ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రైతుబంధు పథకం ఇచ్చి వ్యవసాయ శాఖలో ఇచ్చే సబ్సిడీ పనిముట్లు ట్రాక్టర్లు యంత్రాలు మరి ఇతర సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, ఫసల్ బీమా యోజన కింద రాష్ట్రంలోని రైతుల చేత పాలసీలు కట్టించితే ఇలాంటి పరిస్థితులు ఉండేది కాదని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రజల వద్దకు వెళుతుందోనని కుట్రలు పన్ని నేడు రైతులను నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పంట నష్టం పారదర్శకంగా అంచనా వేసి రాష్ట్రంలో ప్రతి రైతు దు:ఖాన్ని తుడ్వాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఉందని, భారతీయ జనతా పార్టీ తరపున యావత్తు తెలంగాణ రైతన్నకి అండగా, బాసటగా నిలబడతామని పేర్కొరన్నారు. రైతంగం అధైర్య పడాల్సిన అవసరం లేదని బీజేపీ అండగ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, వరంగల్ జిల్లా నాయకులు చిలువేరు రాజేందర్, ఒంటెల ప్రసాద్, భైరి నాగరాజు, పుప్పాల ప్రవీణ్, కంద్రాతి శ్రీను, ఆకుతోట కిరణ్, కిషన్ కొప్పుల సతీష్ సంతోష్ ఇనుముల మూర్తి యాదగిరి నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆగమాగం





(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాది ఏమాత్రం పంట చేతికి రాకపోవడంతో రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కంటి తుడుపు చర్యగానే మిగిలిపోయిందే తప్పా రైతులకు ఏమాత్రం మేలు కలగడం లేదని పలువురు భావిస్తున్నారు. నర్సంపేట మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇతర మండలాల్లో కూడా రబిలో మొక్కజొన్న సాగును అధికంగా చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరిత్యాలతో గోరంగా నష్టపోతున్నారు. దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన పాలడుగుల చంద్రమౌళి రబిలో నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట వేసి కంకిని ఒకచోట కుప్పగా పోయి యంత్రంతో జొన్నలు పట్టించి ఆరబోయగా సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్నలన్ని తడిచి ముద్దయ్యాయి. అదేవిధంగా కొంత మంది రైతుల మొర్చి కల్లాలు సైతం వర్షంలో తడిచిపోయాయి. వడగండ్ల వానలు, ఈదర గాలులతో రైతులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. వచ్చే ఖరీఫ్‌లో వ్యవసాయం చేయాలా వద్దా అనే సందిగ్దంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు



**వరంగల్ ప్రభాతవార్త మే 01:**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ 12 మోరీల జంక్షన్లో బి.ఆర్.డి.యు ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోనత్సవం వేడుకలకు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కర్యక్రమంలో కార్పొరేటర్లు, కార్మిక నాయకులు బోయిని రవి, టి.ఎ.టి.డి.యు జిల్లా అధ్యక్షులు జరుపుల వీరస్వామి, కుసర్ల నరేందర్, కొక్కరకొండ అశోక్, చంద్రమౌళి, జి,రమేష్, కె.కృష్ణ, ఎం.ఐలయ్య, సుధాకర్, రజనీకాంతత్, బాబు రమణ పర్వేజ్, వి.నాగరాజు, రాజు, అఖిల్, డి.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా అంతర్జాతీయ మేడే దినోత్సవం

**మామునార్ ప్రభాతవార్త మే 01:**

అంతర్జాతీయ మేడే దినోత్నవం ను పురస్కరించుకుని గ్రామ గ్రామాన మేడే జెండా రెపరెపలాడింది. బిఎన్అర్ కెవిస్ జిల్లా కమిటీ ప్రచార కార్యదర్శి జెరిపోతుల బిక్షపతి అద్వర్యంలో మేడే జెండా కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. కార్మికులు సమస్మల కోసం ముందుకు నడిచే రోజు అసన్నమైందని అన్నారు. ఎక్కడో పుట్టిన కార్మిక నిరసన జ్వాల ఇప్పుడు గ్రామ గ్రామాన పాకిందని, ఐక్యతతో నడవడం వలన ఏదైన సాదించ వచ్చుని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సంద్ర ఏసోబు, ఉసుధ్యక్షుడు తోటకూరి రాజు, మునియాల మోహన్ రావు, కోశాధికారి మంద సుమన్, ప్రధాన కార్యదర్శి చిట్యూరి కనకయ్య, ప్రచార కార్యదర్శి కందుకూరి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు సంద్ర చిన్న కొర్నేల్, మునగాల ఏసు, మునగాల ఏసు, కుమారస్వామి, సంద్ర ప్రభాకర్, పెద్దబాబు, సంద్ర కృష్ణ, చిన్న బాబు, పిడుగురాళ్ల యేసు, రాజయ్య, ఐతే రవి, సంద్ర సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తి కార్మికులకు ఉండాలి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 01:**

కార్మిక సయస్యలపై పోరాడే స్ఫూర్తి కార్మికులు కలిగి ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రపంచ కార్మిక దినోత్సవం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సమస్యలపై 10 గంటలు తక్కువ చేయాలని చికాగో నగరంలో పోరాటం చేసిన కార్మికులను ఆనాటి ప్రభుత్వాలు తీవ్రంగా అనుచి వేసినందుకు కార్యికుల పోరాటానికి విజయానికి స్ఫూర్తిగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంచాల రమాదేవి, తిరుపతి కొంగల రామచంద్ర రెడ్డి ఆదరి రమేష్ మార్పు కృష్ణారెడ్డి రావుల తిరాపతి సదానందం కూన యాదగిరి వెంకటరాజం రవి స్వప్న ఉమా పద్మ రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్‌రోడ్‌ను వెంటనే నిర్మించాలి

**ఖిలావరంగల్, మే1, ప్రభాతవార్త**

నగరంలో 200పీట్ల ఇన్నర్ రింగ్‌రోడ్‌ను వెంటనే నిర్మించాలని అఖిల భారత మహాత్మ జ్యోతిబాపులే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజాసంఘాల నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. నాయుడు పెట్రోల్ పంపు నుండి వంగపాడు క్రాస్‌రోడ్డు వరకు ప్రతిపాదించిన 200ఫీట్ల ఇన్నర్ రింగ్‌రోడ్డును 15ఏళ్లు అయినా నిర్మించకపోవడం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలదే బాధ్యత అని విమర్శించారు. ఇప్పటికీ సర్వేలు అంటూ భూనిర్వాసితులకు నష్టపరిహారం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా రోడ్డు నిర్మాణం చేపట్టడంలేదని దుయ్యబట్టారు. ఆర్‌టిఏ కార్యాలయం ఎదుట బురదమయం అయిన గుంతల రోడ్ గుండానే వేలమంది ప్రయాణికులు అవస్థలు పడుతూ ప్రయాణిస్తున్నారని వెంటనే సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవతీసుకొని రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల లక్ష్మణ్, దడిగెల రవిపటేల్, వేణుగోపాల్, తెలంగాణ కొమురయ్య, రాజ్‌సింగ్, అవతార్‌సింగ్, నీలం సంజీవ, కిరణ్, కొమురయ్య, అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడలో మే డే వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలో తాపీ మేస్త్రీ సంఘం ఆద్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు ముఖ్య అతిదిగా హాజరయ్యారు.తాపీ మేస్త్రీ సంఘం నడికూడ అద్యక్షుడు దశరథం జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలేటి సాయిలు,దుప్పటి రవి,రావుల సమ్మయ్య,చాపర్తి కుమార్,బంగారి,దుప్పటి రమేష్,బోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయం

## కార్పొరేటర్ గందె కల్పన నవీన్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ రాష్ట్ర సచివలయం అని అలాంటి సచివలయానికి విశ్వ మానవుడు రాజ్యాంగ రూపుకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం హర్షనీయమని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశమే గర్వపడేలా అన్ని సౌకర్యాలతో అదునాతన హంగులతో 6 అంతస్తులతో అతిపెద్ద పరిపాలన సౌదాన్ని రికార్డు సమయంలో అంటే సుమారు 20 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రజలు సగర్వకంగా ప్రజాపరిపాలన సచివాలయం అంటూ గర్వపడేలా ప్రపంచ మేదావులు అబ్బూరపడేలా నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేసుకున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# కార్మిక కర్షక లోకానికి మేడే శుభాకాంక్షలు

## మీలో ఒకరికి కార్మికుడి బిడ్డగా మీకు అండగా ఉంటా

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్ల వారీగా పోచమ్మమైదాన్ జంక్షన్, ఆటోనగర్, ఎంజీఎం సర్కిల్, కూరగాయల మార్కెట్ 28వ డివిజన్లో 12 మోరీల అడ్డా, 33వ డివిజన్ ఇసుక అడ్డా జంక్షన్‌లో స్థానిక కార్పొరేటర్‌లు, ఇంచార్జిల అధ్యక్షతన వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలకు హాజరై జెండా ఎగురవేసి కార్మిక లోకానికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్మిక పక్షపాతి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహర్నిషలు కష్టపడుతూ తమ జీవనం సాగించే ప్రతి కార్మికుడు న్నతంగా ఎదగాలని ఒక కార్మికుడి బిడ్డగా అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టాల్లో పాలుపంచుకుంటున్నానని మీకు ఏ ఆపద వచ్చిన నేనే మీకు తోడుగా మీ కార్మిక లోకానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మేడే సాక్షిగా హామి ఇచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధే తన ప్రథమ జెండాగా పాటుపడుతానని అందరం ఎమ్మెల్యేతో కలిసి కార్పొరేటర్లు కార్మికులకు, మిఠాయిలు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దిడ్డికుమారస్వామి, చింతాకుల అనిల్, గందె కల్పన, నవీన్, ముష్కమల్ల అరుణ, సుధాకర్, కార్మిక నాయకులు కార్పొరేటర్లు భోగి సువర్ణ, సురేష్, సోమిశెట్టి ప్రవీణ్, ఇన్చార్జులు మావురపు గీత విజయభాస్కర్‌రెడ్డి, యెలుగం సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, గణపతి, మిరిపెల్లి వినయ్, కార్మిక నాయకులు మర్రి శ్రీనివాస్, గాదె కుమార్, సోల రవి, జన్ను ప్రమోద్, ప్రభు, జూపాయ సురేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు వమిళా నాయకురాలు ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కేసముద్రంలో ఘనంగా మేడే వేడుకలు

*కేసముద్రం, మే 1, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేసముద్రంలో సిపిఐ, ఎఐటియూసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అరుణ పతాకాలను ఎగురవేసారు. ఈ సందర్భంగా సిపిఐ, ఎఐటియూసి మండల కార్యదర్శులు చొప్పరి శేఖర్, మంద భాస్కర్‌లు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. ఎప్పుడో సాధించుకున్న కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా మార్చి కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను బానిసలుగా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశాభివృద్ధి కొరకు శ్రమిస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ వేడుకల్లో కిషన్‌రావు, శ్రీనివాస్, యాకయ్య, బాలాచారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇఫ్టూ ఆధ్వర్యంలో....**

మండలంలోని పెనుగొండ గ్రామంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాలను ఎగురవేసారు. కార్మికుల హకు ్కలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, లేబర్ కోడ్స్ రద్దుకొరకు కార్మికులు పోరాడాలని నాయకులు కోరారు. పాలకుల చర్యల వల్ల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సామాజిక భధ్రతను, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేషం, శ్రీనివాస్, యాకుబ్‌పాషా, శ్రీశైలం, మౌలానా, రంగయ్య, జానకిరామయ్య, కట్టయ్య పాల్గొన్నారు.




## మాపంచాయతీ కార్యదర్శిని రెగ్యూలర్ చేయండి

*నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త*



మా గ్రామ పంచాయతీ కార్యదర్శి పదవిని రెగ్యూలర్ చేయాలని వినూత్న రీతిలో గ్రామ పంచాయతీ పాలకవర్గం నిరసన తెలిపిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిల్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మా గ్రామపంచాయతీలో తాత్కాళిక పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కార్యదర్శిని రెగ్యూలర్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు లేక రాయడంతో పాటు ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్యదర్శులను తాత్కాళిక ఉద్యోగుల నుండి పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మల్టీ పర్పస్ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

### -సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు ముందుకు రావాలి

*గణపురం, మే 1, ప్రభాతవార్త*

గ్రామాలలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర ఎంతో ముఖ్యమని, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని చిట్యాల సిఐ వేణు చందర్ అన్నారు. సోమవారం మండలంలోని



సీతారాంపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను సిఐ వేణు చందర్, ఎస్ఐ అభినవ్‌లు ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలను నియంత్రించేందుకు సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ రామంచ భద్రయ్య, లక్ష్మీ నరసింహ రావు, ఎంపిటీసీ మంద అశోక్, రంగన్న, గంధం ఓధాకర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సతీష్, సందీప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్న జేపిఎస్‌ల పట్ల నిర్లక్ష్యం తగదు



*గణపురం, మే 1, ప్రభాతవార్త*

పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలో నాలుగో రోజు సమ్మె నిర్వహిస్తున్న జేపిఎస్‌లకు మద్ధతుగా సమ్మెలో హజరై సంఘీభావం తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు అందుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన జేపిఎస్, ఓపిఎస్‌లను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, బుద్ధారం సర్పంచ్ గండ్ర ఆగంరావు, రత్నబాబు, సుంకరి సుధాకర్ రెడ్డి, మామిళ్ల మల్లేష్, నేరేళ్ల రాజు తదితరులు ఉన్నారు.

## కార్మికులంతా కలిసి ఐక్యంగా పోరాడుదాం

*కొత్తగూడ, మే 1, ప్రభాతవార్త*

కార్మికులు హక్కుల కోసం పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు పోడంకంటి యాకన్న, కోశాధికారి గణేష్‌లు అన్నారు. మేడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన హక్కులను సాధించుకునేందుకు మనమే కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేర రాజు, హనుమంతు, రవి, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, బాలాజీ, గిరి అంబటి మల్లేష్, మురళి, మోనగిరి, ప్రభాకర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## శమశక్తి అవార్డు అందుకున్న ఇంజపెల్లి శ్రీనివాస్

*గణపురం, మే 1, ప్రభాతవార్త*



హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన శ్రమశక్తి అవార్డుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన ఇంజపెల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డును ప్రకటించింది. ఇట్టి అవార్డును కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అందజేశారు. 2009నుండి భవన నిర్మాణ కార్మికులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంజపెల్లి శ్రీనివాస్ సేవలు చేస్తుండగా 2018 నుండి 2020వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక సంక్షేమ మండలి స్యూటీని కమిటీ మెంబర్‌గా శ్రీనివాస్ పని చేశారని స్నేహ సజ్జన సంస్థ వారు 2020లో అంబేద్కర్ సేవా పురస్కార్ ప్రధానం చేయడం జరిగింది. 2023మేడే ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంజపల్లి శ్రీనివాస్‌కు శ్రమశక్తి అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి అవార్డు రావడానికి సహఖరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి..

*గణపురం, మే 1, ప్రభాతవార్త*

ఈనెల 28న జిల్లాలో జరిగే ఒడ్డెర సంఘం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల రవి తెలిపారు. సోమవారం మేడే సందర్భంగా మండల అధ్యక్షుడు శివరాత్రి సారయ్య ఆధ్వర్యంలో వేడుకలకు ముఖ్య అతిధిగా హజరై జెండా ఎగుర వేసి మేడే వేడుకలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు దేవాంగుల మంజుల, నియోజకవర్గ అధ్యక్షులు గంధం రవి, గ్రామశాఖ అధ్యక్షుడు దండగల రవి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ సంఘం అధ్యక్షులును సన్మానించిన చీఫ్‌విప్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం లష్కర్ బజార్‌లోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకలకు ముఖ్య అతిథి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మేడే జెండాను ఆవిష్కరించి తదనంతరం గత 40 సంవత్సరాలుగా హమాలీల హక్కుల కోసం పోరాడుతున్న హమాలీ సంఘం అధ్యక్షుడు గ్యాదరబోయిన కొమురయ్య సేవలను గుర్తిస్తూ శాలువాతో సన్మానించి వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా కొమురయ్య తన కష్టాన్ని గుర్తించి సన్మానించినందుకు చీఫ్‌విప్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

*గణపురం, మే 1, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. మేడే సందర్భంగా మాట్లాడుతూ..కార్మికులకు తగిన పనికి తగిన వేతనం అందజేయాలని ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కోలేపాక సారయ్య, సమర్ల ఐలయ్య, తిక్క కిరణ్, కోయిల కార్తీక్, బోట్ల సుధాకర్, గుండెపు శంకర్, కొయడ రమేష్, ఆరుముళ్ల సుమన్, మేడిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కాటారం, మే 1, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో సోమవారం మేడేను పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరింపజేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో అనేకమంది కార్మికులు రక్తం చుక్కల మీద ఏర్పడినటువంటి మేడే దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, మేధావులు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి మానవునికి అవసరమైన భవనాల నిర్మాణంలో వారి కృషి ఎనలేనిదని అన్నారు. కార్మికులకు ప్రమాదం సంభవించినప్పుడు ప్రభుత్వ పరంగా స్పందించాల్సిన ప్రభుత్వం కార్మికులను, కర్షకులను చిన్నచూపు చూడడం చాలా భాధాకరమని అన్నారు. ఐదు మండలాల కూడలి ఐనటువంటి కాటారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘంకు స్థలం కేటాయించి




పక్కా భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్క కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక స:గం మండల అధ్యక్షుడు పసుల మొగిలి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనార్దన్, జాడీ మహేశ్వరి, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, వార్డు సభ్యులు గోనె శ్రీనివాస్, మాచర్ల శ్రీజ-రాజు, పసుల శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గౌరోజు చిన్న రామన్న, గోనె పెద్ద మల్లేష్, జూకంటి సదానందం, మాదాసు మొండయ్య, ఏసు మేస్త్రీ, అనిల్ మేస్త్రీ, గోనె రవి, అఖిల్ మేస్త్రీ, సగం మల్లయ్య, పోచయ్య, గోనె మహేష్, నారమళ్ల రాజయ్య, కటుకు రాజేష్, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కోల్‌బెల్ట్, మే01, ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలో సీఐటియు బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆద్వర్యంలో జండాను ఎగురవేసి సంబరాలను జరుపుకున్నారు. గనులు, డిపార్ట్‌మెంట్‌లు, ఆయా కాలనీలలో సీఐటియు, సీపీఎం ఆద్వర్యంలో పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు చెంచు ఐలయ్య, ఎం సుధాకర్, సంపత్‌రెడ్డి, లక్ష్మి, వెంకయ్య, సంపత్, ఎం శ్రీనివాస్, సదానందం, స్వామి, రవి, శ్రీనివాస్, శంకర్, మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త




ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గోన్నారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డుల ప్రధానం

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త

ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సింగరేణి ఉద్యోగులు, నాయకులకు శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేశారు. గోదావరిఖనిలో జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లికి చెందిన బేతెల్లి మధుకర్‌రెడ్డి, బొడ్డు అశోక్‌లకు ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్‌ప్రసాద్ శ్రమశక్తి అవార్డులతో సత్కరించారు. భూపాలపల్లి పట్టణ ఉపాద్యక్షుడు, ఐఎన్‌టియుసి నాయకుడు బేతెల్లి మధుకర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి, ఐఎన్‌టియుసి నాయకుడు బొడ్డు అశోక్‌లు ఈ అవార్డులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్ తదితరులు పాల్గోన్నారు.




## కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**-మల్హర్‌లో ఘనంగా 137వ మేడే వేడుకలు**

మల్హర్‌రావు, మే 1, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూర్‌లో 137వ మేడే దినోత్సవ వేడుకలను సెమవారం యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిటియు జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కష్టపడితే వచ్చే చెమట చుక్కలే ఆస్తులుగా వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలు తమహక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా అమ్మివేస్తూ యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తి విఫలమయ్యారని విమర్శించారు. ఈకార్యక్రమంలో జాగిరి అరవింద్, గొట్టం ఎల్లయ్య, జిముల లాల్, వేల్పుల స్వామి, గుంటి బాపు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

మల్హర్‌రావు, మే 1, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు, కొండంపేట. తాడిచర్ల, రుద్రారం, వల్లెంకుంట, దబ్బగట్టు గ్రామాల్లో అకాల వర్షాల వల్ల కోత దశకు వచ్చిన వరి పంట పొలాలను మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్ సోమవారం ఆయా గ్రామాల ఏఈఓలతో కలిసి పరిశీలించారు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి సుమారు 550ఎకరాల్లో వరి పాక్షికంగా నేలరాలినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దెబ్బతిన్న వరిపంట రంగు మారకుండ, మొలక రాకుండా రైతులు మడులలోని నీరు తీసి 5శాతం ఉప్పు ద్రావణాన్ని నేలపై పిచికారీ చేయాలని తెలిపారు. పంట నష్టం నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లుగా పేర్కోన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పాడి గేదె మృతి

చిట్యాల, మే 1, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన మడికొండ శ్రీనివాసరావు అనే రైతు పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన శ్రీనివాస రావు పాడి గేదె మేత కోసం గ్రామ శివారుకు వెళ్లింది. అక్కడ విద్యుత్ స్థంభానికి సపోర్ట్ వైర్‌కు తగలడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గేదె మృతితో తనకు రూ.60వేల ఆస్తి నష్టం జరిగినట్లు రైతు శ్రీనివాస రావు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వృద్ధుడు మృతి

కాటారం, మే 1, ప్రభాతవార్త

మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన గుండ్ల మల్లయ్య(62) అనే వృద్ధుడు గ్రామంలోని ఊర చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అదే చెరువులో చేపలు పడుతున్న ఇతరులు గమనించి మల్లయ్య మృతదేహన్ని బయటకు తీసినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జేపిఎస్‌లను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

**-మద్ధతు తెలిపిన ఎంపిపి పంతకాని సమ్మయ్య**

కాటారం, మే 1, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సమ్మె చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సోమవారంకు 4వ రోజుకు చేరుకుంది. కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య దంపతులు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న సమ్మె శిభిరానికి వెళ్లి సంఘీభావం తెలిపి వారికి మద్ధతు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో అనేక పనులు చేపించుకొని ప్రస్తుతం వారిని రెగ్యూలరైజ్ చేయకుండా కాలయాపన చేస్తోందని అన్నారు. వెంటనే జేపిఎస్‌లకు మాట ఇచ్చిన విధంగా వెంటనే వారి డిమాండ్‌లను నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమ్మెలో జేపిఎస్‌ల మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా నాయకులు బీరెల్లి కరుణాకర్, శ్రీను, వేణు గోపాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాపాడేందుకు పోరాటాలు నిర్వహించాలి

**- కార్మిక హక్కులను పరిరక్షించేందుకు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి**

**- బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య**



రాయపర్తి, మే 1, ప్రభాతవార్త

కార్మికులు ఎనిమిది గంటల పని నిదాల కోసం కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర సర్కార్ కాలరాస్తుందని వాటిని కాపాడుకునేందుకు కార్మికులు కర్షకులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సమస్త కార్మిక రంగాల నాయకులు సమరశీల పోరాటాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలని బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు, ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. గ్రామ పురవీదుల గుండా కార్మిక హక్కులను కాలరాయొద్దని ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరే చట్టాలు నశించాలని పలు వీదులగుండ నినాదాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. అనంతం కొల్లంపల్లి చౌరస్తాలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు వంగల సోమయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ 1886లో అమెరికా నగరంలోని హై మార్కెట్లో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పని చేస్తుంటేఅ క్కడి రాక్షస ప్రభుత్వ పాలకులు కార్మికులపై కాల్పులు జరిపి అనేక మంది కష్టాలను పొట్టన పెట్టుకున్నారని వివరించారు. ఆ కార్మికుల స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటవ తేదిన కార్మికుల దినోత్సవంగా జరుపుకోవాలని నాటి ఇంటర్నేషనల్ కమ్యూనిస్ట్ లీగ్ పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. నాటి స్ఫూర్తితోనే అనేక దేశాలలో కార్మికులు స్వేచ్ఛ స్వాతంత్ర్య సౌభ్రాతృత్వం అనే వాటి అమలు కోసం పోరాడుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో భాజాపా సర్కార్ మతోన్మాద విధానాలను దేశ ప్రజల మీద రుద్దడమే కాకుండా దురుద్దేశ పూర్వకంగా కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన దుయ్యబట్టారు. కార్మిక హక్కులను సాధించుకున్న స్ఫూర్తితోటే వాటి అమలు కోసం కార్మికులు మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మొట్టపల్లి నాగరాజు, ఎల్లస్వామి, పరమేష్, యోగానంద, సమ్మయ్య, వెంకటేష్, అంజయ్య, వీరయ్య, చిట్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు



రాయపర్తి,మే 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో ఆరు కాలం కష్టపడి వరి ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దవుతుండడంతో రైతులు కష్టాల పాలవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్, జగన్నాథ్‌పల్లి, కాట్రపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడంతో దాన్యపురాశులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తిప్పలుగా పేరుకుపోయాయనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసిన రైతులకు టార్పలిన్‌లు ఇవ్వకపోవడంతో అకాల వర్షానికి వడ్డు నీటిలో నాని మొలకెత్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడం సరికాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపి సెంటర్ ఓపెనింగ్ పేరుతో కాలయాపన చేస్తూ గత నెల రోజులు నుండి రైతులు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వల్లపు కుమారస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, మండల నాయకులు సురేందర్‌రెడ్డి, ఎండి. ఖాజామియా, కృష్ణారెడ్డి, శ్రీను, మేర యాకయ్య, ఊకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద రవి, గట్టికల్ అధ్యక్షులు నరసింహరామ్మూర్తి, కాట్రపల్లి అధ్యక్షులు రాపాక సోమయ్య, నాయకులు కందుకూరి బిక్షపతి డిజె శ్రీనివాస్, కరుణాకర్, రమేషన, వినోద్, సతీష్‌రెడ్డి, వెంకన్ననాయక్, యాకయ్య, చేరాలు, రాజు, ప్రవీణ్, సోమన్న బిక్షపతి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభస్థలంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన చీఫ్‌విప్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మే 5వ తేదిన ఐటీ పరిశ్రమలు, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు కేటిఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని సెయింట్ గ్యాబ్రల్స్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే ఏర్పాట్లను చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పసర్యవేక్షించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ 150 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేస్తారని అన్నారు. కిట్స్ కాలేజి ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా దిగి, ఎర్రగడ్డ గుట్టలోని ఒక





ప్రైవేటు కార్యక్రమానికి హాజరై తదుపడి హనుమకొండలోని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని అన్నారు. వరదలో ముంపుకు గురైనటువంటి ప్రాంతాలలో రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 70 కోట్లు కేటాయించడం జరిగిందని దాన్ని మంత్రి కేటిఆర్ ప్రారంభిస్తారని అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలతో పాటు సైన్స్ పార్కును ప్రారంభిస్తారని అభద్రతాభావంతో ఉన్నటువంటి బీదవారు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్నటువంటి వారికి 58 జీవో ప్రకారం పలు ప్రాంతాల్లోని బీదవారికి పట్టాలు పంపిణి చేస్తారని, ఎక్కడ లేని విధంగా ఆధునికి నిర్మాణలతో కూడినటువంటి వైకుంఠదామాన్ని కూడా ప్రారంభింస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజయాదవ్, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

రాయపర్తి, మే 1, ప్రభాతవార్త



మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో సోమవారం మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాజుల యాకయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం వశపాక కొమురయ్య, వశపాక మొగిళి, ప్రశాంత్, వవపాక బిక్షపతి, కొండ్రా లక్ష్మణ్, చిదురాల హేలియ, వశపాక బాబు, తాపి సంఘం గడ్డం మల్లయ్య, ఆటో యూనియన్ చెల్లోజు నాగయ్య, ఎలక్ట్రీషియన్ గడ్డం వెంకన్న, గ్రామస్తులు అవునూరి ఎల్లయ్య, గడ్డం శ్రీనివాస్, దొంతరబోయిన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన నాయిని

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



నవ సమాజ నిర్మాణం కోసం పునాధి రాళ్లు వేస్తూ... తమ రెక్కల కష్టాన్ని చాటుకోకుండా. తమలోనే దాచుకుంటున్న కార్మికులందరికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచలో కష్టపడే వారూ కార్మికులే, శ్రమించే ప్రతి వారు శ్రామికులే, అందరు అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారన్నారు. శతాబ్ధాలుగా కార్మికులు ఈ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వారి సేవల్ని గుర్తిసూ మే 1న అంతర్జాతీయ కార్మికులు దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ సయ్యద్‌గౌడ్, ఉపాధ్యక్షులు రమేష్, కుమార్, యూత్ కాంగ్రెస్ వెస్ట్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే వేడుకల్లో చీఫ్‌విప్, పలు చోట్ల జెండా ఆవిష్కరణలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండలో పలు జోట్ల జెండావిష్కరణలు గావించారు. లష్కర్‌బజార్‌లో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధుతో కలిసి హనుమకొండ జిల్లా ప్లంబర్‌లు, శానిటరి వర్కర్ల యూనియన్, లష్కర్‌బజార్ మర్కాజీ హైస్కూల్ దగ్గర జెండా ఆవిష్కరించారు. ప్లంబర్, శానిటరీ యూనియన్ సభ్యులు బారసా నాయకులు పాల్గొన్నారు. అలాగే పబ్లిక్ గార్డెన్‌లో మున్సిపల్ కార్మికులు ఏర్పాటు చేసిన పథకాన్ని ఎగురవేశారు.



# కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 138వ మేడే ఉత్సవాలను సోమవారం నర్సంపేటలో కమ్యూనిస్టు పార్టీలు ఘనంగా నిర్వహించాయి. సిపిఎం పార్టీ




ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో డప్పు ప్రదర్శనతో పాటు కార్మికుల నృత్యాలు ఎంతో ఆకర్షించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని నాలుగు సెంటర్లలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, కోరబోయిన కుమారస్వామి, గుజ్జుల ఉమ, అనంతగిరి రవి, హన్మకొండ సంజీవ, గడ్డమీది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మియాపురం గోవర్ధన్, యాకయ్య, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం ఆధ్వర్యంలో పాఖాల సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు గెస్ట్ హౌజ్ వరకు డప్పు చప్పుళ్ల నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈర్ల పైడి, ఎల్లన్న, రాంచందర్, భూమ అశోక్, యాకన్న, రొట్టె శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఎంపిపిఐయు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఉప్పుల యాకయ్య, జమున, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో...

మేడే వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ట్రాక్టర్స్ యూనియన్ డ్రైవర్స్, ఆటో డ్రైవర్స్ హమాలీలు, మేస్త్రీలు మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రమజీవుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని యూనియన్ సభ్యులు అన్నారు. మండలంలోని సుభాష్‌ట్రాక్టర్ యూనియన్ సభ్యులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, సాంబయ్య, వీరమల్ల శ్రీను, కలకోట రాజశేఖర్, వెంకటేష్, రంజిత్, శోభన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో



ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ మండల అధ్యక్షులు సాంబయ్య, కార్యదర్శి మర్రి సాంబయ్య, కార్మికులు సారయ్య, సుధాకర్, నర్సింహా, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే చెన్నారావుపేటలో ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేయగా ఇందులో మొర్రి శ్రీను, మొగిళి వెంకటరెడ్డి, జన్ను సాంబయ్య, సారయ్య తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మదూకర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేపట్టారు. ఇందులో ఎండి.యాకుబ్, గొల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పోగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక పాపయ్యపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎండి. అమిరుద్దీన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేపట్టగా గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తిని యాకాంబ్రం, మేడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేటలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బండి ఉపేందర్, సిఐటియు బాధ్యుడు అల్లాడి వెంకటనారాయణతో పాటు ఆటో యూనియన్ హమాలీ తదితర సంఘాల ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేపట్టారు.



దుగ్గొండిలో...

హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సోమవారం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుంబ బుబురావు, ఎల్లబోయిన రాజు, సింగతి మల్లికార్జున్, మహ్మద్ హుస్సేన్ ఐలయ్య, బుడిమె సురేందర్, కుమారస్వామి, కొత్తపెల్లి రవీందర్, తడుక కౌసల్య, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోల్ల కొమురయ్య, ముస్కు రాజు, సంపత్, రాజేందర్, బిక్షపతి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. తిమ్మంపేట గ్రామంలో సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా



జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనూరు సతీష్‌కుమార్ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కుమార్, కదారి నగేష్, భూమ అశోక్, ఎలకంటి కుమారస్వామి, మొగిళి, నల్లగొండ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కార్మిక హక్కులను కాపాడాలని కోరుతూ చట్టాల అమలుకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ర్యాలీ నిర్వహిస్తూ వివిధ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు అంబేద్కర్ సెంటర్లో ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు జెండా ఆవిష్కరణ చేయగా హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్ ముందు రామారపు రఘు, అండర్ బ్రిడ్జి కూడలిలో గుమస్తాల యూనియన్ అధ్యక్షులు లింగయ్య జెండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమానికి వర్తక సంఘం నాయకులు తాళ్లఊరి వెంకటేశ్వర్లు, దిడ్డి నాగేష్, సుధాకర్‌రెడ్డి, దామోదర్, ప్రభాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సిఐటియు వెంకటలక్ష్మి, నీరటి రజిత, ముడుసు లక్ష్మి, పద్మ, ఎద రాధిక, రఫియా తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని వివిధ సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో కార్మికులకు సంబందించిన జెండా ఆవిష్కరించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాలకులు కార్మికులు చేసే పనికి తగ్గట్టుగా కూలిని అందజేసే విధంగా దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. దీంతో మండలంలోని పలు చోట్ల పతాకావిష్కరణతో పాటు ఆయా సంఘాల జెండాల తోరణాల మాదిరిగా పండుగ వాతావరణాన్ని సంతరించుకునేలా చేశారు. ఇందులో కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఆయా సంఘాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

*దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త*

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం యువజన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సైనికుడిలా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు వేముల ఇంద్రదేవ్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, ప్రవీణ్, రవివర్మ, నరేష్, రోహిత్, రాజేష్, ఏకాంబ్రం, వినయ్, రాజు, సాగర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సర్వ సభ్యసమావేశం

*చెన్నారావుపేట, మే 1, ప్రభాతవార్త*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో తెలిపారు. ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన చేపట్టే సమావేశంలో వివిధ శాఖలపై సమీక్ష ఉంటుందన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలన్నారు.




## మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*



మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గంలో పలు ప్రజా, కర్షక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని కార్మిక జెండాను ఎగురవేశారు. అనంతరం 14 రంగాలకు చెందిన కార్మికులతో మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు హమాలి యూనియన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాఅ ధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ యూనియన్ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

## గౌడసంఘం ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి భూమిపూజ



*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గిరగాని సాంబయ్యగౌడ్ కార్యదర్శి తాళ్లపెల్లి కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ భవన నిర్మాణ భూమి పూజ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి సియం కేసీఆర్ ఆశీస్సులతో రూ.. కోటి రూపాయల నిధులతో గౌడ సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కేటాయించడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బొట్టు పెద్దమనుషులు కొయ్యడి కొమురయ్యగౌడ్, గండిస్వామిగౌడ్, ఉపాధ్యక్షులు బొమ్మగాని కుమారస్వామిగౌడ్, ప్రముఖులు నల్ల మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, కమిటి ఆర్థిక కార్యదర్శులు కోల వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, సదానందంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో కంటివెలుగు




*నర్సంపేట, మే 1, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్ చైర్మన్ గుంటి రజని కిషన్, స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీత రఘునాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటి వరకు 17590 జనాభా అనుకోగా అందులో 16320 మందికి పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ అకౌంట్స్ ఆఫీసర్ రజిని, సంగెపు శ్రీధర్, గుండెబోయిన కోటి, అంచూరి రాజేందర్, ప్రభుత్వ వైద్య బృందం మున్సిపల్ ఇంఛార్జి ఆర్పీ అనురాధ, బందారి మాధవి, టి.కోమల, ఏఎన్‌ఎం, అండ్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రవీందర్**

*ములుగు, మే 1, ప్రభాతవార్త :*



మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, మజీదు సెంటర్‌లో మరియు ఏరియా ఆసుపత్రిలో మే డే జెండాను ఆవిష్కరించారు. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ములుగు ఏరియా ఆసుపత్రి సమావేశ హాలులో పెద్దకాసు వినోద్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో ముఖ్య అతిథులుగా డా. జగదీష్, జంపాల రవీందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ గతంలో కార్మికులు 14 గంటల నుండి 16 గంటల వరకు పనిచేసేవారని, ఆ పని గంటలు తగ్గించాలనే లక్ష్యంతో 1886 మే 1 వ తేదీన అమెరికాలోని చికాగో నగరంలోని మార్కోట్లో 8 గంటల పనిదినాల కోసం వేలాది మంది కార్మికులు ఆందోళనకు దిగారని తెలిపారు. ఆందోళన చేస్తున్న కార్మికులపై యాజమాన్యాలు, గుండాలు నిర్ధాక్షిణ్యంగా దాడి చేసి కాల్పులు జరుపగా వందలాది మంది కార్మికులపై నిర్ధాక్షిణ్యంగా దాడి చేసి కాల్పులు జరుపగా వందలాది మంది కార్మికులు అమరులు కాగా, క్షతగాత్రులు అయిన రక్తం ఏరులై పారుతుంటే మిగతా కార్మికులు ఏ మాత్రం తగ్గకుండా పారుతున్న రక్తం లో వారి రుమాల్లను ముంచి ఆ రక్తంలో తడిసిన జెండాలతోనే జరిపిన పోరాటాలకు భయపడ్డ ప్రభుత్వం 8 గంటల పనిదినాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆ నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు మే డేను జరుపుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆనాడు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని తెలిపారు. కార్మికులకు రక్షణగా 44 చట్టాలను 4 కోడ్స్‌గా కుదించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, కొమురయ్య, తనుగుల రాజు, గొర్రె రఘు, వినోద్, శ్రీనివాస్, భాస్కర్, అజిత, ప్రమీల, రమేష్, లావుడియా రాములు, జంపయ్య, పైడి, బిక్షపతి, రఘు, నరేష్, వీరన్న, రాజు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నరేశ్, అన్నపూర్ణ హమాలీ కార్మికులు, మెడికల్ కార్మికులు, మార్కెట్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

*ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :*



137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంను పురస్కరించుకుని ఏటూరునాగారం మండల కేంద్రంలో సీపీయం చిటమట రమేష్, సీఐటీయూ బాలోజు రమేష్ ఆధ్వర్యంలో హామాలీ, భవన నిర్మాణ, ఆశ, సివిల్ ఆసుపత్రి, ఉద్యోగ కార్మికులు మేడే జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు మేడే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాడి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.డీ దావూద్ మాట్లాడుతూ .. సకల శ్రామిక పోరాటాలు మేడే అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం పోరాటాలకు మరింత పదును పెట్టాలని, గ్రామీణ ప్రాంతంలో రైతు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలను కలుపుకుని ఐక్య పోరాటాలు నిర్వహించాలని దావూద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాయిని కృష్ణ, గోగు మల్లయ్య, సివిల్ హస్పిటల్ స్వరూప, నాగదేవీ, శారద, సావిత్రి, సునీల్, గంగాధర్, హమాలీ వై.రాంబాబు, డీ.భాస్కర్, ఎం.రాజు, డీ.లక్ష్మణ్, వి.చిన్న, భవనం నిర్మాణ కార్మికులు బోట రమణయ్య, సర్వర్ ఎం.రాంబాబు, బీ.వెంకటేశ్వర్లు, పీ.కృష్ణ, ఆశ కార్యకర్తలు బీ.సరిత, కాలిక అరుణ, స్వరూప, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని రామన్నగూడెం, శివాపురం, గోగుపల్లి, చిన్నబోయిన పల్లి, మల్లకట్ట గ్రామాల్లో సీఐటీయూ, సీపీయం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.




## మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు

**కార్మిక వర్గ చైతన్యానికి ప్రతి రూపం మేడే**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు దావూద్**

*ఏటూర్‌నాగారం,మే 1, ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సిపిఎం నాయకులు చిటమట రమేష్, ఇఐటియు నాయుకలు బాలోజు రమేష్‌ల ఆధ్వర్యంలో హమాలి, భవన నిర్మాణ, ఆశా, సివిల్ ఆస్పత్రి, ఉద్యోగ కార్మికులు మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం సిఐటియూ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గ చైతన్యానికి ప్రతి రూపం మేడే అని అన్నారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన నిలువెత్తు సాక్షం అన్నారు. 8 గంటల పనిదినం కార్మిక హక్కుల ప్రాణ త్యాగాలలకు నినదించిన మహజ్వాల ఘట్టం అన్నారు. మోడీ పాలనలో గత 9 ఏళ్లగా స్వదేశీ, విదేశీ పారిశ్రామిక వేత్తల ఆర్థిక ప్రయోజనాలకోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌ను ప్రవేశ పెట్టారని అన్నారు. 8 గంటల పనిదినాలను 12 గంటలు పొడిగించి పనిదినాలు పెంచేందుక శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాయిని కృష్ణ గోగు మల్లయ్య, వైద్య శాల సిబ్బంది స్వరూప, బాలదేవి, శారద, సావిత్రి, సునీల్, గంగాధర్, ఆశా కార్యకర్తలు స్వరూప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ములుగు వార్త

## నాలుగవ రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల సమ్మె

*వెంకటాపూర్ (రామప్ప) , ప్రభాతవార్త :*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ కోసం శాంతి యుతంగా నిరవధిక సమ్మెలో భాగంగా నాలుగవ రోజుకు వెంకటాపూర్ మండల ములుగు జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరూ నల్ల రిబ్బన్‌లను కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద మనస్సుతో స్పందించిన వెంటనే జూనియర్ పంచాయతీ, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరారు.

## ఊరూరా వాడవాడలా మేడే వేడుకలు

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*



మండలంలోని ప్రతి ఊరు ప్రతి వాడలో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ సీఐటీయూసీ ఐఎన్‌టీయూసీల, ట్రేడ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో జెండా పండును జరుపుకున్నారు. చల్వాయి, పసరా గోవిందరావుపేట, రంగాపురం గ్రామాలలో సీపీఐ (ఎం), గ్రామ కమిటీలు వ్యవసాయ కార్మిక సంఘాలు రైతు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసరా సీపీఐఎం కార్యాలయ కాంప్లెక్స్ వద్ద కమిటీ అధ్యక్షుడు నాగరాజు జెండాను ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడారు. తాపీ మేస్త్రీల సంఘం వద్ద సీఐటీయూ నాయకులు ఉపేంద్రచారి మాట్లాడారు. పసరా గుడిసె వాసుల కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు అంబాల పోశాలు జెండా ఆవిష్కరణ చేయగా జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, బీ.రెడ్డి, సాంబశివ, గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలి -సీపీయం

*కన్నాయిగూడెం, ప్రభాతవార్త :*

కన్నాయిగూడెం మండలం కేంద్రంలో సోమవారం సీపీయం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. మేడే స్ఫూర్తితో కార్మిక కర్షకుల ఐక్యత ఆధారంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కన్వీనర్ కావిరి సుధాకర్, చిడం లక్ష్మణరావు, కోరం చిరంజీవి, ఆశా వర్కర్‌లు రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, రమాదేవీ, అంగన్‌వాడీ వర్కర్‌లు, సూరమ్మ, నిర్మాణ కార్మికులు కావిరి సుదానందం, లేగల నాగేష్, పాస్టర్ మధు, రంజిత్, మంచాల రామారావు, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే సీతక్క

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజేపీ కార్యకర్తలు

మంగపేట మే1, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బిల్ట్ కాలనీలో సోమవారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ కమలాపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ ఎస్ పార్టీకి, బిజేపీ పార్టీలకు చెందిన సుమారు 100కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో సీతక్క సమక్షంలో చేరారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ గడిచిన 9సంవత్సరాల్లో బిజేపీ, బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని బిఆర్ఎస్, బిజేపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరిగిందో ఆపార్టీ నాయకులే చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రుత్వ పోకడలకు దేశం రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందని పేదలపై పన్నులు మోపి పెద్దలకు పెడుతున్నారని ఈప్రభుత్వాలకు బుద్ది చెప్పాలని సీతక్క పిలుపు నిచ్చారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమన్నారు సీతక్క. రైతు రాజ్యం రావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గడిచిన 9సంవత్సరాలల్లో కనీసం అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, ధళితులకు 3ఎకరాల భూమి ఇవ్వలేదని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే సారి 2లక్షల వరకు రైతు ఋణమాఫీ చేస్తామని మహిళలకు రూపాయలు 5వందలకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇళ్ళకు 5లక్షల సహాయం అందిస్తామని మొదటి యోదాది 2లక్షల ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఒకే ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉంటే కనీస పెన్షన్ రూపాయలు 5వేలు ఇస్తామని సీతక్క అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సృజన, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి మండల బీసీసెల్ అధ్యక్షులు ఆదినారాయణ, చాద మల్లయ్య, కారుబోతుల నర్సయ్య గౌడ్, శావన్, చింత చంద్రావతి, నిర్మల, లావుద్య శ్యాంలాల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుంట్ల నరేందర్, తూడి భగవాన్‌రెడ్డి, అయ్యోరి యానయ్య, బండారి వెంకటేశ్వర్లు, సాంబారెడ్డి, ఆకు పవన్, గాజర్ల రాజు, అబ్బాస్, రాజు, రంజిత్, చిదం రవి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.




## ఘనంగా రాములోరి కళ్యాణం



నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అధ్యయనోత్సవం గుడి ప్రతిష్టాపన దినోత్సవంలో భాగంగా బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం సీతా సమేత శ్రీరామచంద్రస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం దేవాలయంలోని సుప్రభాతసేవ మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు పట్టువస్త్రాల సమర్పణ, గణపతి విశ్వక్సేన పూజలు, ఆరాధన ఉత్సవాలు జరిగాయి. అఖండ హోమము పూర్ణాహుతి కార్యక్రమం కొనసాగిన అనంతరం స్వామివారి కళ్యాణలోక కళ్యాణార్థం నిర్వహించడంతో పాటు ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు పురోహితులు వకుళాభరణం శ్రీధర స్వామి పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత ధర్మకర్తలు, రాజపోషకులు, కొండ లక్ష్మణస్వామి, భాస్కరస్వామి, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వరస్వామి వేడుకలు



నల్లబెల్లి,మే 1, ప్రభాతవార్త

గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వరస్వామి కళ్యాణమహోత్సవ వేడుకలు మండలంలోని నారక్కపేట గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజున గౌడ కులస్తులు బిందెలతో గంగాజలాన్ని తీసుకొచ్చి కంఠమహేశ్వరస్వామికి ఎల్లమ్మతల్లికి, వనం మైసమ్మకు, పోతురాజులతో పాటు గ్రామ దేవతలకు అఖండ జలాభిషేకం చేశారు. దీంతో నారక్కపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు శ్రీపతి రాజు, కొమురయ్య పున్నంచందర్, పిసి సభ్యులు చిర్ర నర్సయ్య, కత్తి సూరయ్యతో పాటు గౌడ కులస్తులు దొనికెల రాజు, సుమన్, చిర్ర రమేష్, దశరథం, బొడిగె కృష్ణ, చిరంజీవి, సుమన్, యుగేందర్, రాజు, హనుమంతు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలు

### ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్

ములుగు, మే 1, ప్రభాతవార్త :

కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని ములుగు అడిషన్ కలెక్టర్ రెవెన్యూ వై. వి గణేష్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కార్మిక శాఖ అధికారి వినోద ఆధ్వర్యంలో జరిగిన మే డే కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులు కార్మిక శాఖ ద్వారా కార్మిక గుర్తింపు కార్డులు పొందాలన్నారు. ఇప్పటి వరకు గుర్తింపు కార్డులు పొందిన వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ కార్డు పొందాలని, ఈ కార్డు ద్వారా ప్రమాద బీమా రూ. 2 లక్షలు, అంగవైక్యల్యం సంభవిస్తే లక్ష రూపాయలు పొందవచ్చునని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కార్మికులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,హమాల కార్మికులు, టైలరింగ్ కార్మికులు సుమారు 50 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, డిప్యూటిడి డీఆర్డీఓ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ ఐ వెంకన్నచందు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, కార్మిక సంఘం నాయకులు శానబోయిన అశోక్ పాల్గొన్నారు.




## సొంటిరెడ్డిని రంజిత్‌రెడ్డిని సన్మానించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమితులైన సొంటిరెడ్డిరంజిత్‌రెడ్డిని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, టిపిసిసి సభ్యులు పెండెం రామానందంలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబిసి ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, రాచకొండ రఘు, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, ముఖ్య నాయకులు గాజుల రమేష్, ఆలకుంట నాగులు, నాగెం నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## నాటి బాల్య స్మృతులు మరువలేనివి..

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాటారం, మే 1, ప్రభాతవార్త

నాటి బాల్య స్మృతులు మరువలేనివని కాటారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 2002-2003 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 2002-2003 పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. వివిధ వృత్తుల్లో స్థిరపడి ఎన్నో ఏండ్ల తరువాత అందరూ ఒకే చోట వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నాటి బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం ఉల్లాసంగా ఉత్సాహంగా పూర్వపు ఉపాధ్యాయులతో పూర్వపు విద్యార్థులు గడిపారు. అనంతరం పూర్వపు ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానింపజేసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వపు ప్రధానోపాధ్యాయులు డి.రాజేశ్వర్ రావు, పూర్వపు ఉపాధ్యాయులు ఏసుదాస్,జీవన్‌రెడ్డి, మడక మధూకర్ రెడ్డి, రఘు, శ్రీనివాస్, రమేష్, గాయత్రి, శైరెనా రోస్సీ, పూర్వపు విద్యార్థినీ, విద్యార్థులు గైని భాగ్యలక్ష్మీ, తక్కెల్లపల్లి శ్రీలత, మెట్టు పరంజ్యోతి, సిరివెన్నెల, రజిత, రాజబాపు, శ్రీనివాస్, తాజ్ పాష, తోటపెల్లి రాజు, కార్తీక్, బాలకిషన్, నరేష్, మహేష్, మహేందర్, తదితరులు ఉన్నారు.



## వేముల సారయ్యకు నివాళ్లర్పించిన దొంతి

నర్సంపేట, మే 1, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తండ్రి కీ.శే.వేముల సారయ్యగౌడ్ ప్రథమ వర్ధంతి నర్సంపేట పట్టణంలో జీఆర్‌గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి సభ్యులు నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వేముల సారయ్యగౌడ్ సంఘం అభివృద్ధికి చేసిన కృషిని అందరితో కలుపుగోలుగా మెదిలిన విధానాన్ని ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా యువజన విద్యార్థి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.






## రాకపోకలకు సమస్యగా మారిన సాకరాసి కుంట రోడ్డు నిర్మాణం

### సంవత్సరం కాలంగా సాగుతున్న అభివృద్ధి పనులు

### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త మే 01:**
వరంగల్ తూర్పులోని అండర్ రైల్వేగేట్ ప్రాంతం సాకరాసికుంట రోడ్డు మరమ్మతుల నిర్మాణంలో అధికారులు అధికార ప్రజాప్రతి నిధులు నిర్లక్ష్యంతో ఏడాది కాలంగా అభివృద్ధి పనులు సాగుతూనే ఉన్నాయని వరంగల్ తూర్పు బిజెజి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం అండర్ రైల్వే గేట్ సాకారసి కుంట అబివృద్ధి పనులపై స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్లపై బొందలు నీళ్ల నిలవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అండర్ రైల్వేగేట్ ప్రాంత వాసులు వచ్చిపోయే ప్రధాన రహదారి సాకరాసి కుంట ఒక్కటేనని అలాంటి రహదారి మరమ్మతు నిర్మాణం నెలలకొద్దీ అయ్యే సరికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రధాన రహదారి రోడ్డును గుమస్థాలు, హమాలీలు, లేబర్ కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు వ్యాపార ఇతర ప్రజలు సుమారు రోజు లక్షళా మంది రాక పోకలు కొనసాగిస్తారని అలాంటి వారికి ఎన్నో ఇబ్బందులు కలుగు తున్నాయని అన్నారు. గలంలో కూడా ఇదే స్థలంలో నాళాను తవ్వి వదిలేశారని అప్పుడూ కొన్ని నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇదే దారిన వెల్తూ కూడా కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఒక కార్పోరేటర్ కు ఎమ్మెల్యేకు తెలియకుండా జాతీయ రహదారిని తవ్వికొన్ని నెలల తర్వాత పూడ్చడం సిగ్గుచేటని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెంటనే స్పందించి సాకరాసి కుంట నాళా మరమ్మతు నిర్మాణం పనులు పూర్తి చేయాలని లేకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి న పరిస్థితి ఏర్పగుతుంని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, కలకొట్ల బచ్చమ్మ, కట్కూరి సమ్మక్క, మాదాసు ప్రమీల, పట్ల సన్వరూప, ఆకారపు నాగలక్ష్మి, కట్కూరి మల్లికాంబ, చింత సునీత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అంతర్జాతీయ మేడే వేడుకలు

**హసన్ పర్తి ప్రభాతవార్త మే 01:**
హసన్‌పర్తి 66వ డివిజన్ లో మేడే ను పురస్కరించుకొని కార్మిక సోదరులు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గుమ్మడి రాజుల రాములు పుల్లా అశోక్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఎన్ని ఉన్న ఈ దోపిడి రాజ్యంలో సరిగా అమలు కావడం లేదని అన్నారు. ఇప్పటివరకు శ్రమదోపిడి జరుగుతూనే ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కష్టజీవులు కార్మిక సోదరులు బడుగు బలహీనవర్గాలు ఏకతాటిపైకి వచ్చి ఎర్ర .ఎండ ఎగర వేసినప్పుడే కార్యిక చట్టాలు సంపూర్ణంగా అమలు అవుతాయని అన్నారు. సామాజిక వేత్త శీలం యాడగిరి మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఏ విధంగా ఉపయోగించు కోవాలో తెలిసి నప్పుడే ప్రతి కార్మికుడు తన హక్కులకై పోరాడగలడని అన్నారు. తద్వారా మండల కేద్రంలని బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మేడే జెండాను ఆవిష్కరించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మనండల నాయకులు కార్మికులు ప్ర.లు పాల్గొన్నారు.



## మేడే జెండాను ఆవిష్కరించిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 01:**
మండల కేంద్రంలోని సిఐటియు, సిపిఐ నాయకులు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసిన మేడే సంధర్భంగా ముఖ్య అతిదిగా పాల్గొనా సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గోలి రాజేశ్వర్ రావు అవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు ఎన్ని ఉన్న ఈ దోపిడి రాజ్యంలో సరిగా అమలు కావడం లేదని అన్నారు. చికాగోలో పుట్టిన కార్మిక నిరసన ఫలితమే ఇప్పుడు మేడేగా ప్రపంచమంతా విస్తరించిందని అన్నారు. ఇప్పటివరకు శ్రమదోపిడి జరుగుతూనే ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కష్టజీవులు కార్మిక సోదరులు బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపైకి వచ్చి ఎర్ర జెండ ఎగర వేసినప్పుడే కార్మిక చట్టాలు సంపూర్ణంగా అమలు అవుతాయని అన్నారు. కార్మిక చట్టాలు ఏ విధంగా ఉపయోగించు కోవాలో తెలిసి నప్పుడే ప్రతి కార్మికుడు తన హక్కులకై పోరాడగలడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పరమేశ్, మండల కార్మిక సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసిహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

**ఐనవోలు ప్రభాతవార్త మే01:**
శ్రీ లక్ష్మీనరసిహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఆరూరి రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసిహ స్వామి పంచమ వార్శిక ప్రభ్మోత్స వాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఉత్సవ కమిటి చైర్మన్‌గా సబ్బతి సత్యనారాయణతో పాటు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవిందర్ రావు, జడ్పి వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, స్థానిక సర్పంచ్ కంజర్ల రమేశ్, ఎంపిటిసి తాటికాయల రమేశ్, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, నందన సొసైటి వైస్ చైర్మన్ తక్కల్లపల్లి చందర్‌రావు, ఉపసర్పంచ్ బొల్లం ప్రకాష్, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు పోలెపల్లి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవిందర్, గూబ అరుణ్ కుమార్, ఆకుతోట యాకయ్య, అరూరి బిక్షపతి, అరూరి ఎలియా గ్రామస్థులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూరులో ఘనంగా మేడే దినోత్సవం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 01:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో మేడే దినోత్స వం భవన నిర్మాణ కార్మికులు ఘనంగా నిర్వహించారు. సోమవారం జిల్లా భవన నిర్మాణ ఉపాధ్యక్షులు ముత్యం అశోక్ ముఖ్య అతిథిగా పాలొని కార్మిక జెండా ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ పథకం వర్తింపజేసి 50 సంవత్స రాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ వాహనాల్లో భవన నిర్మాణ కార్మికులే పనుల నిమిత్తం ఎక్కువగా ప్రయాణిస్తురని బస్సు చార్జీలో 50 చార్జీలను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి బొందయ్య రామస్వామి యాదగిరి మహేందర్ సంపత్ మొగిలి శ్రీనివాస్ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గోన్నారు.

## మేడే జెండా ఆవిష్కరించిన కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్



**మామునార్ ప్రభాతవార్త మే 01:**
మేడే సందర్భంగా బిఎన్అర్‌కెఎస్ నారయణగిరి గ్రామ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బివన్‌అర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ కార్మిక సమస్యల విముక్తికోసం చేసిన ఏన్నో పోరాటాల ఫలితంగా మేడే పురుడు పోసుకుందని అన్నారు. ఇకనైన కలిసి కట్టుగా కార్మికుల పై చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వాల పై కార్మిక పోరాట ప్రభావం చూపెట్టాలని, కార్మిక సమస్యలను సాదించుకొనే వరకు కార్మిక హక్కుల ద్వార పరిష్కార మార్గానికి బిఎన్అం కెఎస్ సంఘ కమిటీ సూచన మేరకు మనమే ముందుకు నడువాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజిముద్దిన్, బుగులయ్య, దేవురుప్పల బిక్షపతి, మండల గ్రామ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అన్నదానం

**ఖిలావరంగల్, మే1, ప్రభాతవార్త**



నగరంలోని శంభుని పేటకు చెందిన ప్రతాపగిరి రాజ్యలక్ష్మి ఏడేళ్ల వర్ధంతిని పురస్కరించుకొని సోమ వారం కుటుంబ సభ్యులు అనాధ పిల్లలకు అన్నదానం చేశారు. లక్ష్మిపురంలోని న్యూవెల్ఫేర్ సొసైటిలోని 30మంది అనాధ పిల్లలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాపగిరి సాంబమూర్తి, ప్రతాప్, సుధారాణి, వినయ్‌కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

# వైభవంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ప్రతిష్ఠ మహోత్సవాలు

*జనగామ కల్చరల్ ,మే01 ప్రభాతవార్త :* అంగరంగా వైభవంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతారామ చంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. జనగామ వైశ్యభవన్‌లో జరుగుతున్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి, నగరేశ్వర, శ్రీసీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి పవిత్ర ఆర్యవైశ్యుల 101 గోత్రాలతో అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అరంతరం వైశ్యభవన్ ప్రాంగణంలో భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాలను జరిపారు. ఈకార్యక్రమంలో జనగామ ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ సంపత్కు మార కృష్ణ మాచార్య సిద్ధాంతి, ప్రముఖ వేదపురోహితులు శ్రీమాన్ అప్పయ్యశాస్త్రీ, జనగామలోని వేదపండితులు, వాసవి ట్రస్టు



అధ్యక్షులు వజ్జూరి గోపయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ట్రస్టు కార్యదర్శి బుద్ధరమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్, జైనరమేష్, కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, వజ్జూరి లక్ష్మీనర్సయ్య, కొత్తూరు శ్రీనివాసులు, గందే వేణు, తడకమళ్ల నరసింహారావు, బిజ్జాల నవీన్‌కుమార్, కాచం సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

*కొడకండ్ల , మే01 ప్రభాతవార్త :*



ప్రజలందరు సంతోషంగా ఉండాలని రాష్ట్ర పంచాయిత్ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అమ్మవార్లను వేడుకున్నారు. సోమవారం కొడకండ్ల మండలం రేగుల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతల పునఃప్రతిష్ఠపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామప్రజలందరు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల మండల నాయకులతో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

## కార్మికులకు దుస్తుల పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, మే01 ప్రభాతవార్త :*



వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ గుజ్జుల రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి కోట నాగేశ్వర శర్మ, కార్యదర్శి జీవన్ కుమార్, మార్కెట్ పాలకవర్గం ఉన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహ పూజలు

*స్టేషన్‌ఘన్‌పూర్, మే01 ప్రభాతవార్త*

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలో ఈనెల 5వ తేది వరకు నిర్వహించే శ్రీకనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ యంత్ర శిఖర ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పురోహితులు సౌమిత్ర లక్ష్మణాచార్యులు, జీడి కంటి వారుణాచార్యులు వేదమంత్రాలతో గణపతి పూజ, హోమం సహస్ర పారాయణం రక్షభందనం ఆరేగింపు పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. వేడుకల్లో చల్ల దంపతులైన గ్రామ సర్పంచ్ ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాములు, తదితరులు ఉన్నారు.



## ప్రమాదవశత్తు వ్యక్తి మృతి

*జనగామ, మే01 ప్రభాతవార్త :*

రన్నింగ్ రైలులో నుంచి పడ్డ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రఘునాథపల్లి జనగామ రైల్వే లైన్‌లో చోటు చేసుకుంది. ఈఘటనపై జనగామ జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నుంచి విజయవాడ వరకు వెళ్ళు రైలుకు జనరల్ టికెట్ తీసుకొని గుర్తు తెలియని వ్యక్తి, గుర్తుతెలియని రైలులో రఘునాథపల్లి జనగామ రైల్వే లైన్ లో ప్రమాదవశత్తు కిందపడి మృతి చెందినట్ల రైల్వే పోలీసులు తెలిపారు. కాగా మృతుడు సుమారగా 35 సంవత్సరాలు చాయా రంగు తో పాటు కుడి చెతి మట్టపై త్రిశులం వచ్చబొట్టు, ఆకువచ్చ డిజైన్‌గల డ్రెస్ దరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడివద్ద ఎలాంటి పత్రాలు లేనందున తెలిసిన వారు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని కొరారు.

## నీట మునిగిన వరి, ధాన్యం

*పాలకుర్తి, మే01 ప్రభాతవార్త ;*



పాలకుర్తి మండలంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, పోలాల్లో వరి నీట మునిగింది. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లి రైతులకు కన్నీళ్లను మిగిలించిందని రైతులు వాపోయారు. ఆకాల వర్షానికి తడిసిన ధాన్యం ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పోలాల్లో నీట మునిగిన వరికిసైతం వెంటనే నష్ట పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం

*స్టేషన్‌ఘన్‌పూర్, మే01 ప్రభాతవార్త :*



ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ వ్యాప్తంగా మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చాగల్లు గ్రామంలో భవన నిర్మాణా కార్మికుల సంఘం గౌరవఅధ్యక్షులు అన్నెపు యాకయ్య ఆధ్వర్యంలో కార్మికులంతా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘం అధ్యక్షులు పొన్న సాయిలు జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై ప్రత్యేక కార్యచరణను ఏర్పాటు చేసి వారికి డబుల్ బెడ్ రూమ్‌లు వంటి పథకాలరను అందించాలరి కోరారు. ఉత్సవాల్లో సర్పంచులఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షులు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి చేపూరి సురేష్, వెంకటేష్, అనిల్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## ఉచిత శిక్షణా తరగతులు వినియోగించుకోవాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

*బచ్చన్నపేట, మే01 ప్రభాతవార్త :*




విద్యార్థులకు ఉచితంగా ఏర్పాటు చేసిన స్పోకన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, పూలే అధ్యయన వేదికల ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా స్పోకన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తరగతులను ప్రారంభించి మాట్లాడారు. నేటి ప్రపంచానికి టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉందని, ఇందుకు అందరు తెలుగుతో పాటు ఇంగ్లీష్‌ను తప్పనిసరిగా నెర్చుకోవాలన్నారు. అలాగే పేద విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ నెర్పించడం సంతోషమని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ అంజయ్య, టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్, సర్పంచులు మల్లారెడ్డి, టి భవానీ, ఎస్ఎంసీ చైర్మన్ బాపురెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, రషీద్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేఖ బిజేపి ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రమాణం

### ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సీహెచ్ రాజారెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రపంచ కార్మికదినోత్సవం 137వ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏఐటీయుసీ ఆధ్వర్యంలో హామాలి కార్మిక సంఘాలు, భవణ నిర్మాణా కార్మికులు సోమవారం జనగామలో 15 సెంటర్స్‌లలో జెండాలను ఎగురవేశారు. ఈకార్యక్రమానికి ఏఐటీయుసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన వహించగా సంఘం గౌరవ అధ్యక్షులు సీహెచ్ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 8గంటల పనిదినాల కొసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న 8గంటల పనిలో నేడు 12 గంటల పని కొనసాగుతుందని అన్నారు. ఇందుకు కార్మికుల వ్యతిరేకైన బీజేపీ ప్రభుత్వమే కారణమని అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టలను కాలరాస్తున్న బిజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మికులందరి చేత ప్రమాణా స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కామేడి మల్లయ్య, ఆది సోమయ్య, చొప్పరి సోమయ్య, శ్రీశైలం, రాజు, యాకుబ్ తదితరులు ఉన్నారు.

# పూర్తి స్థాయిగా పంటలను పరిశీలించాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

అకాల వర్షాలు, పంటల నష్టాలు, ధాన్యం కొనుగోళ్లపై వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అదికారులతో సోమవారం హనుమకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించి రైతులకు ధైర్యాన్ని కల్పించాలన్నారు. దెబ్బతిన్న పంటల నష్టాలను వెంటనే అంచనా వేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. కౌలు రైతులతో పాటు, నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలన్నారు. రైతుల పంటలను ప్రభుత్వ



పరంగా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేసే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి కాంటాల్లో కోతలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సేకరించిన ధాన్యం రవాణాను సైతం వేగంగా చేపట్టాలన్నారు. సీఎం కేసిఆర్ నిర్ణయాన్ని రైతులకు తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. మక్కల కొనుగోలుకు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో వర్ధన్నపేట, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, సతీష్‌బాబు, వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్ ప్రాఈణ్య, సీక్తాపట్నాయక్, వ్యవసాయాధికారులు ఉషాదయాల్, డిఆర్‌డివో పీడీలు శ్రీనివాస్‌కుమార్, సంపత్‌రావు అధికారులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## కార్మిక హాక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

పాలకుర్తి, మే01 ప్రభాతవార్త ;



కార్మికుల హాక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీపీఎం జిల్లా కమీటి సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. సోమవారం కార్మిక మే డే పురస్కరించుకుని మండలవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు.ఈసందవర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికుల హాక్కుల సాధానకు అందరు కృషి చేయాలని పెర్కోన్నారు.ఇందులో ప్రజా సంఘాల నాయకులు సోమసత్యం మాదార్, సోమ అశోక్ బాబు, ఇంద్రారెడ్డి,సంపత్, రాజు, మంజుల, సంధ్య, సోమయ్య, సాంబయ్య, అనిత, భాస్కర్, సంధ్యారాణీ, రజీత, వెంకన్న, కొమురయ్య, రాజు, బిక్షపతి, ఆంజనేయులు, రమేష్, తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే

కాటారం, మే 1, ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షన్ 23లో భాగంగా మడంలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీలు ఒడిపిలవంచ, గుమ్మళ్లపల్లి, ఆదివారంపేట, ధన్వాడ, శంకరాంపల్లి, గంగారం, రేగులగూడెం, కాటారం గ్రామ పంచాయతీలు ఎంపిక చేయబడినట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం తెలిపారు. ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీలలో మే 18వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛ సర్వేక్షన్ బృందం అధికారులతో సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి సర్వేలో గ్రామ పంచాయతీలో ఉన్న కుటుంబాలు ఎన్ని, వ్యక్తిగత మరుగుదొడ్డి ఉన్నవారు ఎన్ని, మరుగుదొడ్డి వాడుతున్నారా, గృహములలో వాడిన నీరు ఇంకుడు గుంతకు మరలిస్తున్నారా, ఇంటిలోని తడి, పొడి చెత్త పదార్థములను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా సెగ్రిగేషన్ షెడ్డుకు తరలసిత్తున్నారా, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ కార్యాలయంలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నాయా, వాటిని వినియోగిస్తున్నారా, గ్రామంలోని వైకుంఠదామం వినియోగిస్తున్నారా అంతేగాకుండా త్రాగునీటి సౌకర్యాలు వంటి వివరాలను ఇట్టి సర్వే బృందంచే సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం మండలంలోని ఆదివారంపేట గ్రామ పంచాయతీలో సర్వేను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సర్వేలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఏపిఎం లవకుమార్, సిసి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి పాల్గొన్నట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

కాటారం, మే 1, ప్రభాతవార్త

మండలంలోని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ సిఈఓ విజయలక్ష్మి ఆదేశించారు. సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, మండల అభివృద్ధిపై చర్చించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులపై కొన్ని సూచనలు చేసినట్లు తెలిపారు. మండలంలో స్వచ్ఛ భారత్ గ్రామీణ(ఎస్‌బియం) సర్వే పనులు త్వరగా నిర్వహించి పూర్తిచేసేలా చర్యలు గైకొనాలని మండల అధికారులను ఆదేశించారు. అంతకముందు నూతనంగా జిల్లాకు వచ్చిన జడ్పీ సిఈఓ విజయలక్ష్మిని పూలబోకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ మాకం రఘువరణ్, మడంల ప్రత్యేకాధికారి డి.సంజీవరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఏపిఓ నేరడ వెంకన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలంపల్లిలో ఘనంగా మేడే వేడుకలు

మహాముత్తారం, మే 1, ప్రభాతవార్త



మండలంలోని పోలంపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని ఆయా గ్రామాలలో కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మాట్లాడారు. 137ఏండ్ల క్రితం బానిస సంకెళ్లను బద్దలు కొట్టే మహత్తర పోరాటానికి కార్మిక వర్గం శ్రీకారం చుట్టిన మేడే రోజు జరుపుకుంటున్న మనుషులమే యంత్రాలు కాదంటూ పెట్టుబడిదారి వర్గం మీద తలెత్తుకొని సగర్వంగా తిరగబడ్డ రోజే అని అన్నారు. ఎనిమిది గంటల పనిదినం హక్కుతో పాటు కార్మిక సంఘాల స్థాపన హక్కు ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత ఉపాధి కల్పన హక్కుల్ని స్వయంగా రాజ్యమే కబలిస్తున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజేపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెంచిందని అన్నారు. దేశంలోని బిజేపి పాసిస్టు పాలననను కొనసాగిస్తూ సేద ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. మతకలహాలు సృష్టిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గొరిగి శంకరయ్య, పోలం శేఖరన, గుంటి శంకరయ్య, బిసీల దేవేందర్, కల్వపల్లి శంకరమ్మ, తోట తిరుమల, పోలం రాజమ్మ, రామినేని మల్లక్క, రామునేని పోచయ్య, కండల లక్ష్మీ, జంగా పోషక్క, కార్మికులు, కర్షకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

మల్హార్‌రావు, మే 1, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కొమురయ్య, ఎడ్లపల్లి గ్రామానికి చెందిన కామ సత్యనారాయణలు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి, భూపాలపల్లి జడ్పీ ఛైర్మన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, ప్యాక్స్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, వాల యాదగిరి రావు, యండి తాజోద్దిన్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, బూడిద సదానందం, సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కెనవేని సుమన్, ఇండ్ల శివసారయ్య, తోకల సమ్మయ్య, ఇండ్ల మహేందర్, శ్యాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వయో వృద్ధుల సంక్షేమంపై అవగాహన

కాటారం, మే 1, ప్రభాతవార్త

మడంలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నేడు వయో వృద్ధుల సంక్షేమం గూర్చి ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని యంపిటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని యంపిడిఓ శంకర్ నాయక్ కోరారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

### -రూ.28వేలు స్వాధీనం

చిట్యాల, మే 1, ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారు రామచంద్రాపురం అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాటరాయుళ్లను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. నర్సంపేటకు చెందిన బానోతు నవీన్, దండికోట సాయికుమార్, ఆంగోతు బాలు, భూపాలపల్లికి చెందిన వొడ్నాల సుధాకర్, మోరంచపల్లికి చెందిన ముత్యాల విష్ణులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు జరిపి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చెప్పారు. వారి వద్ద నుండి రూ.28వేల నగదును, రెండు సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనం, పేకాట కార్డ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కళ్లకు గంతలతో జెపిఎస్‌ల నిరసన

గూడూరు, మే 1, ప్రభాతవార్త

మండలానికి చెందిన జూనియర్ పంచాయతి కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో జెపిఎస్‌లు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సమ్మె శిబిరంలో పాల్గొన్న జెపిఎస్‌లు నల్ల రిబ్బన్లతో తమ కళ్లకు గంతలు కట్టుకొని తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈనెల 2న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి మండలంలోని జెపిఎస్‌లు తరలిరావాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి కే రాజ్‌కుమార్**

**ఘనంగా కార్మిక దినోత్సవం**

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త




నాటి మేడే ఉద్యమ పోరాట స్ఫూర్తిని కార్మికులంతా కొనసాగించాలని ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి, సీపీఐ జిల్లా కార్యదర్శి కే రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సుమారు 30 సెంటర్‌లలో మేడేను పురస్కరించుకొని సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా గనులు, డిపార్ట్‌మెంట్‌లతో పాటు జిల్లాలోని 11 మండలాల్లో అరుణ పతాకంను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కండి, పోరాడితే పోయేదీ ఏముంది బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదంతో ప్రపంచమంతా ఐక్యమై శ్రమదోపిడికి గురవుతున్న కార్మిక వర్గంను ఏక తాటిపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడి కార్మిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మేడే అని అన్నారు. నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి కార్మికులంతా అలవర్చుకొని సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ప్రపంచ కార్మిక దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1లో జి శ్రీనివాస్, గడ్డిగానిపల్లిలో కే రాజ్‌కుమార్, జంగేడులో కోమురయ్య, వేషాలపల్లిలలో రాజ్‌కుమార్, ఎండి క్వార్టర్స్‌లో కోటిలింగం, సుభాస్‌కాలనీలో ఎస్ శ్రీనివాస్, బస్టాండ్ ఏరియాలో రాజ్‌కుమార్, ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎల్లాగౌడ్, వర్క్‌షాప్ వద్ద రాజ్‌కుమార్, కూరగాయాల మార్కెట్ కుడుదలు వెంకటేష్, కేటికే 5లో ఆసిఫ్‌పాష, కేటికే ఓసీపీ 02లో కరీముల్లా, సిఆర్‌నగర్‌లో రాజయ్య, కేటికే ఓసీపీ 03లో ఎల్ శంకర్, ఏరియా ఆసుపత్రిలో టీ పోశం, కేటికే 8 కాలనీలో ఎం విజేందర్, మంజూర్‌నగర్ ఎంసీ క్వార్టర్స్‌లో ఆసీఫ్‌పాష, చెల్పూర్‌లో క్యాతరాజు సతీష్, జెన్‌కో లో కే సతీష్, కుందురుపల్లిలో శ్రీనివాస్, కృష్ణకాలనీలో ఎం రమేష్, మున్సిపల్ ఆఫీస్‌లో కే వెంకటేష్, సీపీఐ, ఏఐటియుసి కార్యాలయంలో కే రాజ్‌కుమార్, మోటపలుకుల రమేష్, భూపోరాట కేంద్రంలో కే సుగుణ, కారల్‌మార్క్స్ కాలనీలో రాజ్‌కుమార్, ఏఐఎస్‌ఎఫ్ జోసఫ్‌లు జండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మోటపలుకుల రమేష్, ఎం విజేందర్, పి శ్రీనివాస్, చంద్రమౌళి, సోతుకు ప్రవీణ్, ఎం శ్రీనివాస్, డి తిరుపతి, పి శ్రీనివాస్, ఎల్ శంకర్, ఎండి కరీముల్లా, కృష్ణారెడ్డి, విష్ణు, రమేష్, సుగుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగరావుకు శ్రమశక్తి అవార్డు

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిరుపాల నర్సింగరావుకు శ్రమశక్తి అవార్డును తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి సోమవారం అందజేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మేడే ఉత్సవాల్లో భాగంగా భూపాలపల్లికి చెందిన నర్సింగరావుకు శ్రమశక్తి అవార్డును అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఆయనతో పాటు భూపాలపల్లి ఏరియాకు చెందిన నాయకులు తుమ్మేటి రఘోత్తంరెడ్డి, వారణాసి గౌరిపతిశర్మ, రాజిరెడ్డిలు ఉన్నారు. నర్సింగరావుకు శ్రమశక్తి అవార్డు రావటం పట్ల భూపాలపల్లికి చెందిన పలువురు అభినందించారు.

## సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 17 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

భూపాలపల్లిరూరల్, మే01, ప్రభాతవార్త

అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. నిన్న కురిసిన అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పోలాలలను, వరి కల్లాలను మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ అకాల వర్షం వలన నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ప్రభుత్వం సంబందిత శాఖలతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతుల కుటుంబాలకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడచిన వరి ధాన్యంను కొనుగోలు చేయాలని కోరారు. మండల పార్టీ అద్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నాయకులు తోట సంతోష్, అంబాల శ్రీనివాస్, నగునూరి రజనీకాంత్, అజ్మీర బిక్షపతి, నరసింహులు, బాపుగట్టయ్య, గంగులు, అంబాల దేవేందర్, కడిగిన పర్వతాలు, బుర్రి మదునయ్య, కేశవేన అనిల్, కనకం భాస్కర్ పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణపై హర్షం

**సీఎం కేసిఆర్‌కు పలువురి కృతజ్ఞతలు**

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసిఆర్ కాంట్రాక్ట్ కార్మికులకు తీపి కబురును అందించారు. ఇందులో భాగంగా 5544 కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తూ కీలక ఫైల్‌పై సంతకం చేశారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు విభాగాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కాగా వారి కుటుంబాల్లో ఆనందచాయలు వెల్లివిరిశాయి. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నిషియన్‌లు, 158 మంది ఫార్మసిస్టులు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత 20 ఏళ్ల నుండి మల్టిపర్పస్ హెల్త్ వర్కర్ మేల్‌కు చెందిన 87 మంది ఉండగా సీఎం తీసుకున్న నిర్ణయంతో ఆయా కుటుంబాలు సంబరాలు జరుపుకుంటున్నాయి. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖకు చెందిన వారిని పర్మినెంట్ చేసిన కేసిఆర్‌కు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, టీఎన్‌జివో కేంద్ర కమిటీ అద్యక్షుడు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అద్యక్షుడు కిరన్‌రెడ్డి, ఇతర నాయకులు సుదీర్, పరమేశ్వర్, రాజు, గోపిలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఎన్‌జివో అద్యక్షులు బూరుగు రవి, ప్రధాన కార్యదర్శి హరిక్రిష్ణ, రాష్ట్ర నాయకుల రావుల శ్యాం ప్రసాద్‌లు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం నిర్ణయం మూలంగా ఎన్నో ఏళ్ల నుండి క్రమబద్ధీకరణ కోసం చూస్తున్న వారికి పర్మినెంట్ చేయటం సంతోషంగా ఉందని వారు వెల్లడించారు.

## విఓఏలకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఐకేపి విఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. మేడే సందర్భంగా సీఐటియు జండాను సమ్మె శిభిరం వద్ద జిల్లా అద్యక్షురాలు ప్రమీల జండాను ఎగురవేశారు. విఓఏల సమ్మెకు మద్దతుగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అద్యక్షుడు పోలం రాజేందర్, సీఐటియు జిల్లా కార్యదర్శి రమేష్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సమ్మె చేస్తున్న వీఓఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భీమా 10 లక్షలు చెల్లించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమీల, శ్రీశైలం, సరిత, శ్రీమాన్, పోచయ్య, స్వప్న, స్వరూప, సునిత, రాజమణి, శైలజ, నిర్మల, లలిత, శారద, సంపత్, బాపు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జండావిష్కరణ

కోల్‌బెల్ట్, మే01, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద 137వ మేడే ఉత్సవాలను పురస్కరించుకొని జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నామాల శ్రీనివాస్, కామెర గట్టయ్య, దాసరి జనార్ధన్, కలకోటి లింగయ్య, జయశంకర్, పాష, చంద్రశేఖర్, నరసయ్య, యుగేందర్, రాజ్‌కుమార్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠంగా సాగిన లారీ అసోసియేషన్ ఎన్నికలు

భూపాలపల్లి, మే01, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో సోమవారం నిర్వహించిన ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ ఎన్నికలు ఉదయం నుండి మద్యాహ్నం వరకు బ్యాలెట్ పద్దతిలో ఎన్నికల అధికారులు నక్క తిరుపతి, కొత్త కుమారస్వామి, తోట రమేష్, జి సురేందర్ ఆద్వర్యంలో నిర్వహించగా 352 మంది ఓటర్లకు గాను 311 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అద్యక్షులుగా బానోతు బాల్‌చంద్‌నాయక్, వైస్ ప్రసిడెంట్‌గా సబావత్ వెంకట్రామ్, ప్రధాన కార్యదర్శిగా బిల్ల అశోక్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా గండి చిరంజీవి, కోశాధికారిగా బేతు రమేష్ ఎన్నికయ్యారు.

# కార్మికుల శ్రమశక్తితోనే దేశాభివృద్ధి: గుడిపూడి

*మరిపెడ, మే1, ప్రభాతవార్త*

కార్మికుల శ్రమశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సిపియం, సిఐటియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సెంటర్‌లలో ఎర్రజెండాలను, కార్మిక జెండాలను ఎగురవేశారు. అనంతరం సిపియం మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షతన జరిగిన సదస్సులో గుడిపూడి నవీన్‌రావుతోపాటు బానోత్ రాంలాల్, వైస్‌చైర్మన్ గుగులోతు సిందూర రవి, ఎంపిపి గుగులోతు సిందూరరవి, ఎంపిపి అరుణరాంబాబు,



జెడ్పిటిసి శారధరవీందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట పేందర్‌లు పాల్గొని మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక శక్తులు కలిసి గొప్పగా జరుపుకునే ఏకైక పండుగ ప్రపంచ కార్మికదినోత్సవం మేడే అన్నారు. కార్మికులను స్మరిస్తూ వారి హక్కుల కోసం 137సంవత్సరాలుగా సిఐటియు ఇతర కార్మిక సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. తెలంగాణలో సైతం ముఖ్యమంత్రి కార్మిక పక్షపాతిగా పనిచేస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం భవన నిర్మాణానికి మరిపెడ మండలకేంద్రంలో స్థలం కావాలని ఆసంఘం కోరగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ ద్వారా కృషిచేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి గుగులోతు వెంకన్న, మాజి ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, మాజి ఎంపిటిసి గందసిరి అంబరీష, నాయకులు కొండ ఉప్పలయ్య, రాంబాబు, వెంకన్న, మల్సూర్, శ్రీనివాస్, మురళి, వెంకన్న, యాదగిరి, బొడ్డు వెంకన్న, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామి అమలుకోసం పోరుబాట

### -గ్రామాల్లో నిలిచిపోయిన పనులు

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*



ప్రతి గ్రామానికి గ్రామపంచాయతీ కార్యదర్శులను 2019లో ప్రభుత్వం మూడుసంవత్సరాల కాలపరిమితి ప్రకారం నియామకాలు చేపట్టింది. అయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించిన జూనియర్ కార్యదర్శులను పూర్తిస్థాయి ఉద్యోగులుగా చేస్తామని ప్రభుత్వం కార్యదర్శులు విదుల్లో చేరే సమయంలో ఆదేశాలు కూడా ఇచ్చారు. అయితే అదే నమ్మకంతో జూనియర్ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రామాలల్లో ఉన్న పనులను బాధ్యతగా చేపట్టి పూర్తిచేశారు. నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా నియామకం చేపట్టిన సమయంలో ఇచ్చిన హామిని ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చూపడంతో గత నెల 3వ తారిఖు నుండి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు పూర్తిస్థాయిలో ఉద్యమబాట చేపట్టారు. దీంతో గ్రామాలల్లో ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు పారిశుద్ధ్య పనులు పూర్తిగా నిలిచిపోయాయి. సర్పంచ్‌లు గ్రామాలల్లో ఉన్నప్పటికీ వారి పనులు వారే చేసుకుంటూ పోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారిక పనులు చేయాలంటే ప్రధానంగా గ్రామపంచాయతీ అధికారి ద్వారానే చేయాల్సి ఉంటుంది. కార్యదర్శులు సమ్మెకు దిగడంతో గ్రామాలల్లో అధికారిక పనులను స్థంభించాయి. ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో స్వయంగా సర్పంచ్‌లే గ్రామపంచాయతీలకు రాకుండా ఉండడంతో కార్యాలయాలు తీసేనాదుడే కరువయ్యాడు. ఒకవేళ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సిబ్బంది ద్వారా తీసి ఉంచితే ప్రజలు గ్రామపంచాయతీ అధికారి రాకకోసం ఎదురుచూసి వెళ్లిపోతున్నామనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆదేశాలను అమలుచేసి మా కుటుంబాలను ఆదుకోవాలని, తమ హక్కులు అమలయ్యే వరకు మా పోరాటం ఆగదని జూనియర్ కార్యదర్శులు హెచ్చరిస్తున్నారు.

### -ప్రభుత్వం ఇచ్చిన మాట అమలుచేయలంటున్నాం:

**జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సుందర్‌నాయక్**



మమ్మల్ని 2019లో జూనియర్ కార్యదర్శులుగా ప్రభుత్వం నియమించిన సమయంలో ఇచ్చిన మాటను అమలుచేయాలని కోరుతున్నాం. గతంలో పలుమార్లు మండలస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు సంబందిత శాఖ అధికారులను, మంత్రులను, ఇతర ప్రజాప్రతినిధులను మా సమస్యలు పరిష్కారం చేయాలని విన్నవించుకున్నాం. అయినా ఎలాంటి స్పందన లేదు. అందుకే మా హక్కుల అమలుకోసం పోరుబాట పట్టాం.

### -పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించాలి:

**జూనియర్ కార్యదర్శి జనగాం నిరోష**



ప్రభుత్వం మమ్ముల్ని ఉద్యోగంలోకి తీసుకునే సమయంలో మూడు సంవత్సరాల తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా చేస్తామని హామి ఇచ్చింది. అయినా ఇప్పటివరకు ఇచ్చిన మాట అమలుకాలేదు. గ్రామాలల్లో ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని సర్పంచ్‌లతో సమానులుగా ముందుండి విజయవంతం చేస్తున్నాం. ప్రతినెలా ఇచ్చే జీతాలు కూడా సరైన సమయంలో రావు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం జూనియర్ కార్యదర్శులను పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించాలి.

# బంధం చెరువుకు బౌండరీలు ఏర్పాటు చేయాలి

### -జిల్లా కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, మే1, ప్రభాతవార్త*

బంధంచెరువు పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని, బౌండరీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బందం చెరువు సర్వే నెంబర్లతో సహా శిఖం భూములపై మున్సిపాలిటీ సర్వే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బందం చెరువు పరిరక్షణకు సంబందిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని హద్దులు తెలిపేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. శిఖం భూములలో ఆక్రమణలు ఉంటే తొలగించాలన్నారు. బోర్డు ఏర్పాటు



చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. కొత్తనిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని, సంబందిత చెరువు రూపురేఖలు తెలిపేలా మ్యాపులు రూపొందించి ఇవ్వాలన్నారు. నిజాం చెరువు, కంబాల చెరువులను కూడా సర్వే చెపట్టాలని హద్దులు తెలిపేలా మ్యాపులు రూపొందించాలన్నారు. ఈ సమీక్షలో ఆర్డీవో కొమురయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడి నర్సింహమూర్తి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**-గ్రీవెన్స్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో అదనపు కలెక్టర్ యం.డేవిడ్‌తో కలసి ధరఖాస్తులను స్వీకరించాడు. ఈ సందర్భంగా మహబూబాబాద్, కేసముద్రం, మరిపెడ, కొత్తగూడ, తొర్రూరు, పెద్దవంగర మండలాల నుండి మొత్తం 42ధరఖాస్తులు రాగా సంబందిత శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం

*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే1, ప్రభాతవార్త*

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 14సెంటర్‌లలో జెండాలు ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. న్యూడెమోక్రసి నాయకులు వెంకన్న, హలావత్ లింగ్యానాయక్‌లు మాట్లాడుతూ కార్మి కులు అనేక పోరాటాల ద్వారా సాదించుకున్న హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గ్రామగ్రామాన ఎగిరింది కార్మికజెండా



*మహబూబాబాద్ రూరల్, మే1, ప్రభాతవార్త*

కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి కార్మికుడు సంఘాలతో కలసి ఉద్యమించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. సోమవారం మండలంలోని మాదాపురం గ్రామంలో సిపియం, సిఐటియు అనుబంధ సంఘాల మండలశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల కష్టాన్ని, శ్రమను కొంతమంది పెట్టుబడి వ్యవస్థ యాజమాన్యం దొచుకుంటున్నారని, 12గంటల వరకు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకోవడం, తక్కువ వేతనాలు ఇవ్వడం ఇలాంటి సమయాల్లో ప్రతి కార్మికుడు హక్కుల అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, నాయకులు చేపూరి గణేష్, బ్రహ్మం, నూకల లింగన్న, మధు, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కంబాలపల్లిలో.: మండలంలోని కంబాలపల్లి, బొడగుట్టతండా గ్రామాలల్లో భారత కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి జెండాలు ఎగురవేశారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ మాట్లాడుతూ.. భవన నిర్మాణకార్మికుల శ్రమదోపిడి, పెట్టుబడి వ్యవస్థ చేస్తుందని కార్మికులకు పనికితగిన వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తూ కార్మికులను బానిసలుగా చూస్తున్నారని పెర్కొన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా కార్మికలోకం హక్కుల సాదన కోసం ఉద్యమబాట పట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి జబ్బార్, నాయకులు కాడబోయిన శ్రీశైలం, ఎండి బాబన్న, ఇమామ్‌పాషా, సురేష్, పురుషోత్తం, శ్రీనివాస్, యాకుబ్‌పాషా, యాకయ్య, భద్రయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ కె.శశాంక

*మహబూబాబాద్, మే1, ప్రభాతవార్త*

జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..



జిల్లాలో 234ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 3వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 50టార్పలిన్‌లు, 3వేల నుండి 5వేల లోపు కేంద్రాలలో 70, అంతకు మించి కొనుగోలు కేంద్రాలలో 100టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. గన్ని బ్యాగులు సిద్ధంగా పెట్టుకోవాలని సివిల్‌సప్లై అధికారిణిని ఆదేశించారు. సంబందిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 120, ఐకెపి ఆధ్వర్యంలో 48, మొక్కజొన్న కొనుగోలుకు 6కేంద్రాలు ఏర్పాటు చేసినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఆర్డీవో కొమురయ్య, డిఆర్‌డివో సన్యాసయ్య, అధికారులు ఛత్రునాయక్, సూర్యనారాయణ, ఖుర్షిద్, నర్సింగరావు, కృష్ణవేణి, సమ్మయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే సంబురాలు

నెల్లికుదురు, మే 1, (ప్రభాతవార్త




మండలంలోని వివిద గ్రామాలతో కార్మిక జెండాను అయా గ్రామాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎగురవేయగా,మండల కేంద్రంలో కార్మిక దినత్సోవం మేడెను పురస్కరించుకుని సోమవారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ర్యాలీని నిర్వహించి, భస్టాండ్ చౌరస్తాలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్, తిలక్,సిఐటియు మండల కార్యదర్శి సైదులు, అశోద బాస్కర్, బిర్రు యాకయ్య, బొల్లం ఎల్లయ్య, అశాలు,అంగన్‌వాడీ వర్కర్లు, ఐకెపి వర్కర్లు, హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో..........**

నర్సింహులపేట : కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకుని మండలంలోని పెద్దనాగారం, లక్ష్మీపురం, బంజర, కొమ్ములవంచ, రామన్నగూడెం, పడమట గూడెం గ్రామాల్లో సోమవారం కార్మిక జెండాను ఎగురవేసి ఘనంగా మే డే సంబురాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐటియు నాయకులు అల్వాల వీరయ్య మాట్లాడుతూ.... కార్మికులంతా ఐక్యంగా ఉండి, హక్కుల సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గునిగండి మోహన్, సోమిరెడ్డి,నిర్మల,కార్మిక సంఘం అధ్యక్షులు ఉస్మాన్, హామాలీ సంఘం అధ్యక్షులు మల్లేష్, పొన్నం నర్సయ్య,రాములు, బక్కయ్య, గంగయ్య, యాకయ్య, దేవేందర్,రమణ,పుల్లయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి

ఇనుగుర్తి, మే 1, (ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి శివారు రేకుల తండాలో విద్యుత్‌షాక్‌కు గురై ఆవు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే....కోమటిపల్లి శివారు రేకుల తండాకు చెందిన బాదిత రైతు బానోతు సైదులు మాట్లాడుతూ....గాలి వానకు విద్యుత్ తీగలు పడటంతో ఆవుకు తగిలి విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిందని,తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## కొనసాగుతున్న జెపిఎస్‌ల ఆందోళన

నర్సింహులపేట, మే 1, (ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకను గత మూడు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆందోళన కార్యక్రమం కొనసాగుతుంది.సోమవారం వినూత్న రీతిలో కబడ్డీ ఆటలతో అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు మద్ది వినోద్ కుమార్ మాట్లాడుతూ....ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, 4సంవత్సరాల కాలం ప్రొబిషన్ సమయాన్ని సర్వీస్‌లో కలుపి,రెగ్యులేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంట స్వాతిక్, సాయి, కృష్ణారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, రజిత,శోభ మౌనిక, బాలాజీ,వెంకన్న, సాగర్, మురళి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

తొర్రూరు రూరల్, మే1, (ప్రభాతవార్త



అకాల వర్షాల కారణంగా దాన్యం తడిసి ముద్దైందని పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ సోమయ్య కోరారు. సోమవారం వ్యవసాయ మార్కెటన ఆవరణలో తడిసిన ధాన్యంతో ఇబ్బంది పడుతున్న రైతులను పరామర్శించారు. రైతుల సమస్యలను ఫోన్ ద్వారా తహాశీల్దారుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి అక్కడకు చేరుకొని రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ.. రైతులు గత పదిరోజులుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే కొనుగోలు చేయకుండా మేచర్ రావడంలేదని రైతుల నుండి మిల్లర్లు ట్రాక్టర్‌కు రూ.10వేలు వసూలు చేస్తూ దోచుకుం టున్నారన్నారు. పంటలకు అప్పులు చేసి తీరా చేతికొచ్చాక మిల్లర్‌లు దోచుకోవడం దారుణమన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. తడిసిన ధాన్యపు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరుశాఖ అధ్యక్షుడు పల్లెకుమార్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పూసాల శ్రీమాన్, జిల్లాకార్యదర్శి పరుపాటి రాంమోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, పైండ్ల రాజేష్, రాజకుమార్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి

నర్సింహులపేట, మే 1, (ప్రభాతవార్త



ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటలకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....ఆకాల వర్షానికి రైతుల మొక్కజొన్న, నువ్వులు, వరి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని, దీనికితోడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరిధాన్యం రాసులు నీటిలో మునిగాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# పనిగంటల తగ్గింపుకై పోరాడుదాం

తొర్రూరు రూరల్, మే1, (ప్రభాతవార్త




కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలపై పోరాటాలకు సిద్ధంకావాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేట్ బహుళజాతి కంపెనీలకు లబ్ధిచేకూర్చడానికే కార్మిక చట్టాలను సవరణ చేయడం జరుగుతుందన్నారు. పనిగంటలు తగ్గించాలని, మెరుగైన వేతనాలు అందించాలని, భద్రతతో కూడిన ఉపాధి కల్పించాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం పెద్దఎత్తున పోరాడుతుందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విదా నాలపై పోరాటాలను తీవ్రతరం చేయా న్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, రామకృష్ణటాకీస్ వద్ద వెంకన్న, విశ్రాంతిభవనం వద్ద కొత్తపల్లి రవి జెండాలను ఆవిష్కరిం చారు. చింతలపల్లిలో శ్రీను, హరిపిరాలలో శ్రీను, మడూరులో వెంకన్న, గుడిబండతండాలో బాలు, మడిపల్లిలో రవి, గోపాల గిరిలో యాకసోములు, చర్లపాలెంలో యాకన్నలు ఐఎఫ్‌టియు జెండాలను ఆవిష్కరించారు.

## తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఇనుగుర్తి, మే 1, (ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని చిన్నముప్పారం, కోమటిపెల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలలో పోసిన వరిధాన్యం పూర్తిగా తడిచి ముద్దైందని, తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే ఏలాంటి అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు బైరు శ్రీనివాస్, గండు అజయ్‌కుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులకు ఈసంవత్సరంలో ఎప్పుడు లేని విదంగా ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు.

## కార్మికశాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

తొర్రూరు రూరల్, మే1, (ప్రభాతవార్త

ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికశాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ ఆఫిసర్ సుమతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినిత్యం కార్యాలయానికి ఎంతోమంది కార్మికులు వస్తున్న నేపథ్యంలో వారి దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



## ఎగిరిన అరుణ పతాకాలు

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



మేడే సందర్భంగా గూడూరు మండలంలో సోమవారం అరుణ పతాకాలు రెపరెపలాడాయి. వివిధ రంగాలకు చెందిన కార్మికులు, వామపక్ష పార్టీల శ్రేణులు, కార్మిక సంఘాలు మేడే ప్రాధాన్యతను నెమరువేసుకొని జెండాలను ఎగురవేసారు. సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఆ పార్టీ జెండా ఎగురవేసి మేడే వేడుకలు జరుపుకోగా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు రవీందర్ పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో అంగడి సమీపంలో వారి సంఘ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసి నినదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, తాపీ మేస్త్రీల సంఘం ప్రతినిధులు చెల్పూరి శ్రీశైలం, అంకుస్, హుసేన్, సాయిలు, వెంకన్న, మల్లయ్య, యాకుబ్, తిమ్మయ్య పాల్గొన్నారు. అదేవిధంగా ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పట్టణంలోని పలు చోట్ల కార్మిక దినోత్సవ ర్యాలీ నిర్వహించి జెండాలు ఎగురవేయగా కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పానుగంటి నర్సయ్య, నూకల ఉపేందర్ తదితరులు భాగస్వాములయ్యారు. విఓఎల సమ్మె శిబిరం వద్ద కూడా సిఐటియు జెండా ఎగురవేసి మేడే జరుపుకున్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్లాబ్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ కూడలిలో అరుణపతాకం ఎగువేసారు. కార్యక్రమంలో రమేష్, మధు పాల్గొన్నారు. సీతానాగారం గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు, హమాలీ కార్మికులు మేడే వేడుక జరుపుకున్నారు.

## నల్లబెల్లం పట్టివేత

**-ఇద్దరిపై కేసు**

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



గూడూరు పోలీసులు ఇటీవల మండలంలో కొనసాగుతున్న అక్రమ దందాలపై ధృష్టి సారించి తమ దాడుల పరంపరను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా నాటుసారా తయారీ అమ్మకాలపై నజర్ పెట్టిన ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్‌లు సమాచారం అందిన చోటల్లా రైడ్స్ జరుపుతూ చట్ట పరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మండలంలోని పడమటితండా గ్రామంలో గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి తండాలో ఇద్దరి ఇళ్లల్లో సోదాలు చేసారు. అక్రమంగా నిల్వచేసిన 15 క్వింటాళ్ల నల్లబెల్లం, 1 క్వింటా పటిక పట్టుకొని సీజ్ చేసారు. ఇందుకు భాధ్యులైన గుగులోతు మంగమ్మ, బానోతు మీట్యాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. మండలంలో అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేంక్షించేది లేదని, రేషన్ బియ్యం, నల్లబెల్లం, గుడుంబా దందాలకు పాల్పడే వారి పట్ల చట్ట పరంగా కఠినంగా వ్యవహరిస్తామని, దీనిని ధృష్టిలో ఉంచుకొని మసలు కోవాలని, అక్రమ దందాల నిరోధానికి ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్‌లు కోరారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ఆలయ నిర్మాణం, హనుమాన్ గుడిలో ధ్వజ స్థంభం ఏర్పాటు కొరకు బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ రూ.50వేలు విరాళంగా అందజేసారు. ఈమేరకు సోమవారం ఆయనను కలిసిన పొనుగోడు గ్రామస్తులకు ఆయన తనవంతు విరాళాన్ని ప్రకటించారు. ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు. హుసేన్‌నాయక్‌ను కలిసిన వారిలో రమేష్, మధు, దేవేందర్, సుధాకర్, శ్రీనివాస్, నర్సింహ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



పట్టణంలోని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న పడమర గూడూరు అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు సీమంతం వేడుక నిర్వహించారు. ఈమేరకు ఆ కేంద్రం పరిధిలో లబ్దిదారులుగా నమోదై ఉన్న గర్భిణీలను కేంద్రానికి ఆహ్వానించి వారికి సీమంతం చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ సాంప్రదాయ ప్రకారం గర్భిణీలకు ఒడి నింపి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపాన్ని దరి చేరనీయకుండా చూసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుఖ ప్రసవం జరగడానికి, ప్రసవం తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా ఉండడానికి ఇప్పటి నుండే అవసరమైన అన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్లు రామక్క, మంగ పాల్గొన్నారు.

## కెజిబివి ఇంచార్జి ఎస్ఓగా మమత

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయ ప్రత్యేకాధికారిగా మండలంలోని కొల్లాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.మమతకు భాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి రామారావు ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎమ్యీఓ శ్రీదేవి సదరు ఉత్తర్వులను మమతకు అందజేసారు. గత నెల 24న పాఠశాలల చివరి పనిదినంనాడు కస్తూర్బా గురుకులం నుండి నిత్యావసర సరుకులు అక్రమంగా తీసుకువెళ్లిన సంఘటన నేపథ్యంలో అప్పుడు భాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఓను, అకౌంటెంట్‌ను డిఇఓ ఆ విధుల నుండి తొలిగించిన విశయం తెలిసిందే. అయితే వెంటనే ఎస్ఓగా గూడూరు బాలికల ఉన్నతపాఠశాల హెచ్ఎం స్వరూపకు భాధ్యతలు అప్పగిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసినప్పటికి తన వ్యక్తిగత కారణాల ధృష్ట్యా ఇంచార్జిగా విధులు చేపట్టలేనని ఆమె విజ్ఞప్తి చేయడంతో తదుపరి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఓగా మమతకు భాధ్యతలు అప్పగిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావుతో పాటు గర్ల్స్ హెచ్ఎం స్వరూప పాల్గొన్నారు.

## ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త*



ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేలా చేయాలని మాత శిశు సంక్షేమ జిల్లా అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను ప్రతి సోమవారం ఆసుపత్రిలో పరీక్షలు చేయాలన్నారు. రక్తహీనత తక్కువ ఉన్న, బీపీ ఎక్కువగా ఉన్నవారిని గుర్తించి సరైనా చికిత్స చేయాలని సూచించారు. వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలన్నారు. అనంతరం న్యూట్రీషియన్ గదిని పరిశీలించారు. వ్యాక్సిన్ గదిని పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, హెచ్ఇవో సాంబయ్య, సిహెచ్ఎన్ మేరి, స్టాఫ్‌నర్సు నరేష్ పాల్గొన్నారు.

## అలరించిన బీరన్న బోనాలు

*గూడూరు, మే 1, ప్రభాతవార్త*



మండలంలోని గాజులగట్టు గ్రామంలో అక్కడి యాదువుల (కురుమ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరన్న ఉత్సవాలు గ్రామస్తులను అలరిస్తున్నాయి. గత నెల 26 నుండి గ్రామంలో ఈ ఉత్సవాలు ప్రారంభం కాగా సోమవారం బీరన్నస్వామి, కామరావతి కళ్యాణోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. బీరన్న కళాకారుల విన్యాసాలు, డోలు నృత్యాల మధ్య కొనసాగుతున్న ఈ వేడుకలు గ్రామస్తులకు కనువిందు చేస్తున్నాయి. ఊరంతా మైకులు పెట్టి ఒగ్గుకథలు, బీరన్న భక్తి పాటలు వినిపిస్తుండడంతో వారం రోజులుగా గ్రామంలో ఆదాత్మిక వాతావరణం నెలకొని ఉంది. యాదవుల పండుగ ఊరంతా పండుగ అన్న చందంగా వేడుక సందడి చేస్తోంది. సోమవారం కళ్యాణోత్సవంలో భాగంగా పూజారు బీరన్న గుడి వద్ద పట్నం వేసి ఒగ్గు కథలు వినిపించారు. బీరన్న కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యాదవ కుటుంబాలు చేపట్టిన బోనాల ఊరేగింపు గ్రామస్తులను ఎంతగానో ఆకటుకుంది. భక్తి ప్రపత్తుల మధ్య ఇళ్లల్లో తయారు చేసిన నైవేద్యాన్ని బోనపు కుండల్లో బీరన్న గుడి వద్దకు తీసుకువెళ్లి సమర్పించారు. కాగా ఈనెల 7 వరకు బీరన్న ఉత్సవాలు కొనసాగుతాయని యాదవ (కురుమ) పెద్దలు తెలిపారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ సోమవారం జరిగిన ఉత్సవంలో పాల్గొన్నారు.

## దేశానికే తెలంగాణ ఆదర్శం: ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి, మే 1, ప్రభాతవార్త*



దేశానికే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలిచిందని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేసిన ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్‌ను బలపరుస్తూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని దీనికి నిదర్శనం పార్టీలో అనేకంగా చేయడమే అన్నారు. రాభోయే రోజుల్లో మళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పసుల సాంబయ్య, రజినీకాంత్, ధర్మేందర్, రాజయ్య, కుమారస్వామి, ప్రవీణ్, వీరయ్య తదితరులు చేరగా ఇందులో క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి, నాయకులు, సురేష్, సాంబయ్య, మోహన్, రాజేందర్, చిరంజీవి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భవనాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*దుగ్గొండి, మే 1, ప్రభాతవార్త*

రైతుల కోసం నిర్మాణం చేపట్టిన రైతు భవనాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు రేమిడాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లోని అబ్బనికుంట ప్రాంతంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడిగా భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. భవనాన్ని, ఖాళీ స్థలాన్ని చందర్‌రావు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ భవనాన్ని వెంటనే ఖాళీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లడె మోహన్‌రావు, జంగ జనార్ధన్‌రెడ్డి, నల్ల విజేందర్, గుండెకారి రాజేశ్వరరావు, ఎర్రబండి నర్సింగరావు, ఇజ్జగిర రాజన్న, గోపగాని సమ్మయ్య, నల్ల శ్యామ్‌సుందర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షం



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, ప్రభాతవార్త**

గ్రామదేవతల ఆశీస్సులతోనే నియోజకవర్గంలోని పల్లెలు సుభిక్షంగా ఉన్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని దుబ్బతండాలో ప్రారంభమైన దుర్గామాత ఉత్సవాల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామాలకు ఎలాంటి అరిష్టాలు జరుగకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సంమృద్ధిగా పండాలని దేవతలకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటిఆర్ సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే 150కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలిపారు. మరో 71కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధంచేసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను యువజన విభాగం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ధరావత్ సునితజైసింగ్, ఆలయ చైర్మన్ వాగ్యానాయక్, రాజేష్‌నాయక్, సోమన్న, నెహ్రు, శ్రీనివాస్, శంకర్, తారాసింగ్, శ్రీనాథ్, బాలాజీ, రవీందర్, బీమానాయక్, బాబురావు, మహేందర్, కిషన్‌నాయక్, మోహన్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో శ్రమదోపిడిపై ఉద్యమించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

మేడే స్ఫూర్తితో శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రేవేటీకరించి, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడి కట్టబెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు. కార్మికులు ఉద్యమించకుండా కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను కాలరాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం పెద్ద ఆస్పత్రిలో బిపి పరికరాలు కరువు

## రోగుల ఇబ్బందులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఉత్తర తెలంగాణకే పెద్ద ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎంలో రోగులకు బిపి చెకింగ్ చేసే పరికరాలు గత కొంతకాలంగా అందుబాటులో లేవని, ఒక వేళ కొన్ని విభాగాలలో ఉన్న అవి పని చేయక పోవడం వల్ల అవస్థలు పడుతున్నామని రోగులు బహిరంగ విమర్శలు చేయడం సిబ్బంది మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ముఖ్యంగా సోమవారం అత్యవసర విభాగంలోని ఎమర్జెన్సీ మెడిసిన్ సర్టికల్ అబ్జర్వేషన్స్ రూమ్ నెంబర్-04లో రోగులకు చూసే బీపీ ఆపరేటర్ పరికరం ఒకటి మాత్రమే ఉందని అది కూడా పని చేయకపోవడంతో వార్డు వైద్యులు క్యాజువాలిటీకి వెళ్లి చూసుకొని రండి అని రోగులకు తెలుపడం శోచనీయం. ఎమెర్జెన్సీ విభాగంలో ఇలాంటి పరిస్థితి నెలకొంటే జనరల్ వార్డు పరిస్థితి ఏంటీ? అని రోగులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎంజిఎం ఆసుపత్రి కార్యనిర్వాహణ అధికారి వెంటనే స్పందించి రోగులకు ఇబ్బందులు కలగకుండా బిపి ఆపరేటర్ పరికరాల కొరత లేకుండా చూడాలని రోగులు కోరుకుంటున్నారు.



# శంకర్ గౌడ్‌ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

**కాటారం, మే 1, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరకుంట మాజీ యంపిటీసీ మారగోని శంకర్ గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సందర్భంగా సోమవారం గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ఆర్ఆర్‌టివి మేనేజర్ రాజమౌళి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మోహన్ గౌడ్, రేణుక ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, కౌన్సిలర్‌లు సమ్మయ్య-లక్ష్మి, కుర్రు లింగన్న, రవితేజ గౌడ్, ధన్వాడ మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్ కారెంగుల, రేణుక ఎల్లమ్మ డైరెక్టర్ తాటి సతీష్ గౌడ్, మాచీడి సత్యనారాయణ గౌడ్, మాచీడి నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

## నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

కార్మిక, కర్షక పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ బల్దియా ఆవరణంలో ఏర్పాటు చేసిన జెండాను మేయర్ ఆవిష్కరించి మున్సిపల్ కార్మికులకు, శానిటరీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతున్నదని కార్మికుల కోసం భవనాలను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. మున్సిపల్ సిబ్బంది అడగక ముందే జీతాలు పెంచిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వాన, షమీమ్‌మసూద్, సీఎంహెచ్ ఓడా రాజేష్, సానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌రాజ్, సంపత్‌రెడ్డి, రవీందర్, కరుణాకర్, యాదయ్య, గోల్కొండ శ్రీను పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులను మోసం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్



**నర్సంపేట, మే 1, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామిని నెరవేర్చక వారిని మోసం చేయడంతో ప్రస్తుతం సమ్మె బాటపట్టారని పార్టీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి విమర్శించారు. సమస్యల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. మాధవరెడ్డి వారికి సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ 2017లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నోటిఫికేషన్ చేసి పరీక్ష రాసిన అనంతరం మూడు సంవత్సరాల ప్రొఫేషనరీ కాలం ఉండగా ముఖ్యమంత్రి కేసిఆర్ మూడు నుంచి మరోసంవత్సరం పొడిగించి తన సేవలందించాలని తెలుపగా అందుకు సైతం ఒప్పుకొని పనిచేశారని ముఖ్యమంత్రి ఇచ్చిన సమయం కాస్తా ఈ నెల 11తో ముగిసినప్పటికి వారిని రెగ్యూలజైషన్ చేయకపోవడమే కాకుండా వారికి వచ్చే బెనిఫిట్స్ కూడా ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. తెలంగాణ ఉద్యమం పేరుతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సెంటిమెంట్‌లో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేసి రైతులను అప్పుల ఊబిలోకి నెట్టాడన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజేషన్ చేయాలని రాభోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తక్షణమే వీరి సమస్యను పరిష్కరించడం కోసం కృషి చేస్తానని హామి ఇచ్చారు. అదేవిధంగా దుగ్గొండి మండలం నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల మమత రాజు దీక్షలకు సంఘూభావం తెలిపి తన ఒక్క నెల వేతనం రూపాయలు 6500 విరాళంగా ఇచ్చారు. మాధవరెడ్డితో పాటు టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సోకులపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు

## రాష్ట్ర ప్రభుత్వం తీరుతో రైతులు, ప్రజల్లో ఆగ్రహం

## పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారుల నిర్లక్ష్యం

## బిజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి

**వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వానికి సోకులపై ఉన్న శ్రద్ధ పాలపనై లేదని, అకాల వర్షాలతో అన్నదాతలు విలవిలలాడుతుంటే చోద్యం చూస్తున్నారని బిజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు సోమవారం మండలంలోని సింగరకుంటపల్లి, పాపయ్యపల్లి, నర్సాపూర్ గ్రామాలలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను బిజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహార్‌లాల్‌తో కలిసి బిజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జింకల కృపాకర్‌రావు మాట్లాడారు. అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని, మిర్చి, పుచ్చ, మొక్కజొన్న సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు కురిసిన వర్షాలకు అన్నదాతలు నిలువునా మునిగిపోయారని, పంట నష్టాన్ని అంచనా వేయాల్సిన అగ్రికల్చర్, హర్టికల్చర్ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా తీర్చు మార్చుకుని రైతులకు న్యాయం చేసేలా పని చేయాలని కోరారు. ప్రభుత్వం రైతన్నలకు పంట నష్టం ఇచ్చేంతవరకు రైతన్నల తరుపున బిజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అదికార ప్రతినిధి వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు ప్రేమ్‌సింగ్, గొల్లపల్లి రవి, ధర్మయ్య, కవ్వాల శ్రీనివాస్, రైతులు పొలాల రాజిరెడ్డి, గోపు దేవేందర్‌రెడ్డి, బిల్ల రమేష్, కారకురి ఓదెలు, ఏలూరి సదయ్య, పుప్పాల చిన్న వీరయ్య, గోపు రమేష్, గోపు భద్రయ్య, మైదం రాజేందర్, చంద్రమౌళి, రామన్న, రవి, బ్రహ్మాచారి, శ్రీనివాస్, రాజు, నరిగె సంపత్, రవి, రమేష్, తదితరులు ఉన్నారు.

